ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 19 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 287 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఫార్ములా ఈ కేసు.. ఏసీబీ ముందుకు ఆ కంపెనీ ప్రతినిధులు



# ఫోర్త్ సిటీలో.. ఏఐ డేటా సెంటర్


- -100 మెగావాట్ల సామర్థ్యంతో ముచ్చర్లలో ఏర్పాటు
- -రూ.3500 కోట్ల పెట్టుబడికి ఎస్టీ టెలీమీడియా సిద్ధం
- -సింగపూర్‌లో సీఎం రేవంత్ సమక్షంలో ఒప్పందం
- -ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రాజెక్టుకు సహకరిస్తామని
- -హామీ ఇచ్చిన ఆ దేశ వాణిజ్య మంత్రి గ్రేస్ ఫు హైయిన్
- -సెమీ కండక్టర్ల రంగంలో పెట్టుబడులు పెట్టండి
- -పారిశ్రామికవేత్తల భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, జనవరి 18 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు.. సింగపూర్ ప్రధాన కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఎస్టీ టెలీమీడియా సంసిద్ధత వ్యక్తం చేసింది. ఫోర్త్ సిటీ ముచ్చర్ల సమీపంలోని మీరా?న్‌పేటలో డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ నేతృత్వంలోని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారుల బృందం శనివారం ఎస్టీ టెలీమీడియా ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. ఎస్టీ టెలీమీడియాగ్రూప్ సీఈవో బ్రూనో లోపెజ్, ఇతర ఉన్నతాధికారులతో చర్చలు జరిపింది. ఈ సందర్భంగానే సంస్థ సీఈవో.. 100 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను హైదరాబాద్‌లో రూ.3500 కోట్ల పెట్టుబడితో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఈమేరకు.. సీఎం రేవంత్ సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సంస్థ బ్రూనో లోపెజ్ ఎంవోయూపై సంతకాలు చేశారు.

డేటా సెంటర్ల నిర్వహణలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఎస్టీ టెలీమీడియాకు ఇప్పటికే చైనా, యుకే, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, థాయ్‌లాండ్, మలేసియా, ఫిలిప్పీన్స్‌లో డేటా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లోనూ హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీలో 8 మెగావాట్ల డేటా సెంటర్‌తోపాటు 10 నగరాల్లో డేటా సెంటర్లను కలిగి ఉంది. ముచ్చర్లలో నిర్మించబోయే

మిగతా 2లో..



## తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సింగపూర్ మంత్రి ఆసక్తి



హైదరాబాద్, జనవరి 18 (అక్షరంన్యూస్)

సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్‌చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు జరిగాయి. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చర్చల్లో పాల్గొన్నారు. పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, నీటి నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం మరియు సాంకేతికత రంగాలలో తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సక్సెస్ చేయడంలో తెలంగాణతో భాగస్వామ్యం

మిగతా 2లో..



## అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

### జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, జనవరి 18 (అక్షరంన్యూస్)

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని ప్రకటించారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని అన్నారు.ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన

మిగతా 2లో..



## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

### అగ్ర నేత బడే చొక్కారావు మృతి

హైదరాబాద్, జనవరి 18 (అక్షరంన్యూస్)

మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ మావోయిస్టు పార్టీ కీలక నేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మృతి చెందారు. ఆయనతో పాటు మరో 18 మంది మావోయిస్టులు కూడా మరణించారు. ఈ విషయాన్ని స్వయంగా మావోయిస్టు పార్టీనే ధృవీకరించింది. ఎన్నో ఏళ్లుగా దామోదర్ పోలీసుల హిట్ లిస్టులో ఉన్నారు.

మిగతా 2లో..



## ఇక ఇంటర్ ఎగ్జామ్స్‌లో అక్రమాలకు చెక్..

### ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం..!



హైదరాబాద్, జనవరి 18 (అక్షరంన్యూస్)

ప్రతి ఏటా ఇంటర్ పరీక్షలు అనగానే ఎన్నో ప్రశ్నలు.. మరెన్నో సందేహాలు. వాటన్నింటికి చెక్ పెట్టి లక్షల మంది విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటోంది

మిగతా 2లో..

## బీఆర్ఎస్ రాజీనామా ఫార్ములా..!

హైదరాబాద్, జనవరి 18 (అక్షరంన్యూస్)

ఒకప్పుడు టీఆర్ఎస్ అంటే ఉప ఎన్నికలు.. ఉప ఎన్నికలంటే టీఆర్ఎస్. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారాక కూడా ఉప ఎన్నికలనే బ్రహ్మాస్త్రంగా భావిస్తుంది. తాజాగా కేటీఆర్ రాజీనామా అస్త్రాన్ని వెలికితీశారు.

## పెండింగ్ ప్రాజెక్ట్‌లపై కేంద్ర అటవీశాఖ సమీక్ష



హైదరాబాద్, జనవరి 18 (అక్షరంన్యూస్)

కేంద్ర అటవీశాఖ అధికారుల బృందం తెలంగాణలో పర్యటిస్తోంది. కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ఆదేశాలతో హైదరాబాద్‌కు వచ్చిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ జితేంద్ర కుమార్ బృందం.. అరణ్య భవన్‌లో రాష్ట్ర అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించింది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని విన్నవించారు. తెలంగాణలో 161 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్రమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

## నేడు కొమురవెల్లి మల్లన్న 'పట్నంవారం'

- హైదరాబాద్ నుంచి తరలివెళ్లనున్న వేలాదిమంది భక్తులు
- భారీ ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

2లో..



## ఫోర్త్ సిటీలో..
# ఏఐ డేటా సెంటర్

డేటా సెంటర్ దేశంలోనే అతిపెద్ద సెంటర్లలో ఒకటిగా ఉంటుందని.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా దాని సామర్థ్యాన్ని పెంచుతామని కంపెనీ వెల్లడించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవతరిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయటం గౌరవంగా ఉందని బ్రూనో లోపెజ్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఇక.. ప్రపంచానికి హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్‌గా మారుతుందని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఆధారిత రంగాల్లో వస్తున్న వినూత్న మార్పుల్లో హైదరాబాద్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

పరస్పర సహకారం..

సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం శనివారం ఆ దేశ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాల గురించి వివరించగా.. ప్రభుత్వానికి సహకారంపై ఆమె సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఆమె ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు.

పారిశ్రామికవేత్తలతో..

తెలంగాణలో భారీ వ్యాపార అవకాశాలున్న సెమీ కండక్టర్ల రంగంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సింగపూర్ పారిశ్రామికవేత్తలను కోరారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న ఆధునిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల విధానాల గురించి తెలిపేందుకు శనివారం ఆయన సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎసఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎస్ఎసఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ చైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతుందని వారు తెలిపారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

సొంత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో స్థిరపడ్డ ప్రవాస తెలంగాణ వాసులను కోరారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన.. మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణ సాంస్కృతిక సంఘం ఏర్పాటుచేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. సింగపూర్ అభివృద్ధిలో తెలంగాణవాసుల భాగస్వామ్యం ఉండటం సంతోషంగా ఉందని పేర్కొన్న సీఎం.. పారిశ్రామిక అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు.

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

దాదాపు 30 ఏళ్ల పాటు ఆ చాలా యాక్టీవ్‌గా పనిచేశారు. 6 నెలల క్రితమే రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన చొక్కారావుపై ఛత్తీస్‌గఢ్‌లో రూ.50 లక్షల రివార్డు ఉందని పోలీసుల తెలిపారు. తెలంగాణలోనూ 25లక్షల రివార్డు ఉంది. ఆయన స్వస్థలం%ఔ% ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామం. చొక్కారావుతో పాటు మరో తెలుగు నేత నర్సింహారావు రావు కూడా మృతి చెందినట్లు దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా పేరిట విడుదల చేసిన లేఖలో మావోయిస్టులు వెల్లడించారు.

2026 వరకే నక్సల్స్ మనుగడ. ఈలోపల లొంగితే ఓకే. లేకుంటే ఏరివేతే అన్నట్టుగా మావోయిస్టులను హెచ్చరిస్తున్నాయి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు. నిజానికి 2017లో అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 'ఆపరేషన్ సమాధాన్' ప్రారంభించినప్పుడు కూడా ఇదే రకమైన టార్గెట్ పెట్టుకున్నారు. 2021 జూన్ చివరికి దేశంలో మావోయిస్టు ఉద్యమాన్ని తుడిచేస్తామని చెప్పారు. ఆపరేషన్ సమాధాన్ మావోయిస్టు నిర్మూలనలో చిట్ట చివరి ఆపరేషన్ అన్నారు. ఈ ఆపరేషన్ కోసం హెలికాప్టర్లు, అత్యాధునిక ఆయుధ సామాగ్రితో పాటు లెక్కలేనన్ని నిధులు కేటాయించారు. కానీ ఆపరేషన్ సమాధాన్..సమాధానం లేకుండా ముగిసింది. అయినా కేంద్రం వెనక్కి తగ్గలేదు. 2024 జనవరి నుంచి ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టుల వేట ప్రారంభమైంది. 2026 మార్చి నాటికి ఈ లక్ష్యం పూర్తవుతుందని కేంద్రం చెబుతోంది
ఇటు భద్రతాబలగాలు కేంద్రం మాటలకు తగ్గట్టుగానే తమ తుపాకులకు పనిచెబుతున్నాయి. వరుస ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు కీలక నేతలను ఏరివేస్తున్నారు. అగ్రనేతలు ఒకరి తర్వాత ఒకరు పోలీసుల బుల్లెట్లకు నేలకొరుగుతున్నారు. లేటెస్ట్‌గా తెలంగాణ సరిహద్దుకు 30కిలోమీటర్ల దూరంలో 24 గంటలపాటు జరిగిన ఎదురుకాల్పుల్లో 19మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఏడాదిలో ఇది ఐదో ఎన్‌కౌంటర్. ఇప్పటివరకు 35మంది వరకు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరు జవాన్లు కూడా గాయపడ్డారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ప్రతిరోజూ భారీ కూంబింగ్ జరుగుతోంది.

## అర్హులందరికి రేషన్ కార్డులు,
# ఇందిరమ్మ ఇండ్లు

దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారిచేసింది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామిజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొంది.

ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం నాడు డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుంది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు.

%ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు.

ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, %వీణూ% కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రీతీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. రాష్ట్రం లో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.

రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని వారు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు తహసీల్దార్ల వద్ద ఉన్నాయని తెలిపారు.

వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మున్సిపాలిటీలలో కలపడం జరిగిందని, ఈ గ్రామాల్లో 2023 -24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయండి : సి.ఎస్. శాంతి కుమారి

ఈనెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు. గతం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామ సభలకు కూడా చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ఒక గ్రామ పంచాయితీ లో మాత్రమే గ్రామ సభ నిర్వహించాలని, ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## ఇక ఇంటర్ ఎగ్జామ్స్‌లో
# అక్రమాలకు చెక్..

తెలంగాణ ఇంటర్ బోర్డు. పబ్లిక్ పరీక్షలు, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు సమాయత్తం అవుతోంది. పరీక్షల నిర్వహణలో కీలక సంస్కరణలకు ఇంటర్ బోర్డు శ్రీకారం చుట్టింది. ప్రాక్టికల్స్ పరీక్షల్లో అక్రమాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటోంది. హాల్ టికెట్ విడుదలను సైతం ముందుకు జరిపి వారం కాదు నాలుగు వారాల ముందే డౌన్ లోడ్ చేసుకునే ఆప్షన్ ఇవ్వనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్, మార్చి 5 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు మొత్తం 9.5 లక్షల మంది హాజరూ కానున్నారు.

క్వశ్చన్ పేపర్ పై డిజిటల్ క్యూఆర్ కోడ్

మార్చి 5 నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల్లో బోర్డు అధికారులు కీలక మార్పులు చేస్తున్నారు. క్వశ్చన్ పేపర్లలోని ప్రతి పేజీలో క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ డిజిటల్ నంబర్‌ను ముద్రించాలని నిర్ణయం తీసుకున్నారు. పేపర్ చివర్లలో దీన్ని ప్రింట్ చేయిస్తే.. అక్కడి వరకూ చింపి వాడుకునే చాన్స్ ఉంటుంది. దీంతో ప్రతి పేజీ మధ్యలో వాటిని ప్రింట్ చేయనున్నారు. దీంతో పేపర్ లీకేజీలకు ఆస్కారం ఉండదు. అంతే కాదు క్వశ్చన్ పేపర్లు ముందుగానే బయటకు రావడాన్ని అరికట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. క్యూఆర్ కోడ్, నంబర్ సాయంతో ఆ ప్రశ్నపత్రం ఎక్కడి నుంచి బయటకు వచ్చిందో ఈజీగా తెలుసుకునే అవకాశం ఉంది. దీంతో పేపర్ బయటకు తీసుకురావాలంటే అందరిలో భయం ఏర్పడుతుంది.

ప్రస్తుతం క్వశ్చన్ పేపర్లను మాములుగానే పేపర్లలో ప్యాక్ చేసి పంపిస్తున్నారు. అయితే, వర్షాలకు అవి తడిచిపోయే అవకాశం ఉంది. ఈసారి తడవకుండా ఉండే కవర్లను వినియోగించాలని భావిస్తున్నారు. కొంతకాలంగా ప్రాక్టికల్స్ నిర్వహణపై అనేక విమర్శలు వస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఇష్టానుసారంగా మార్కులు వేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాక్టికల్స్ నిర్వహించే అన్ని కాలేజీల్లోని ల్యాబ్ లలో సీసీ కెమెరాలు పెట్టాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ మేరకు కాలేజీ యాజమాన్యాలకు ఆదేశాలు ఇచ్చారు.

# బీఆర్ఎస్ రాజీనామా ఫార్ములా..!

కాంగ్రెస్ ప్రభుత్వం ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ చేసిందని నిరూపిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తామన్నారు. మరోవైపు కేటీఆర్ కేసులను ఎదుర్కోలేక రోజుకో సవాల్ విసురుతున్నారని విమర్శిస్తున్నారు కాంగ్రెస్ నేతలు..
కాంగ్రెస్‌ను కార్నర్ చేసిన బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమకాలం నాటి ఫార్ములా ఫాలో అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయడం లేదని మండిపడ్డారు బీఆర్ఎస్ నేతలు. హామీలు అమలు చేయాలని అడిగితే తమపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు గులాబీ నేతలు. కేసుల విషయంలో లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమా అంటూ మొన్న సవాల్ విసిరిన కేటీఆర్.. తాజాగా రాజీనామా అస్త్రాన్ని సంధించారు.
ఏ ఒక్క గ్రామంలోనైనా రేవంత్ సర్కార్ వంద శాతం రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం అంతా మూకుమ్మడి రాజీనామా చేస్తామన్నారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు కేటీఆర్. పార్టీమారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో త్వరలో ఉప ఎన్నికలు వస్తాయన్నారు. బై పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు..కాగా.. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది.. ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు విచారణను ఎదుర్కొంటున్న కేటీఆర్ ఒత్తిడిని తట్టుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు కాంగ్రెస్ నేతలు.బీఆర్ఎస్ సవాళ్లపై కాంగ్రెస్ నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చినప్పటికీ కేటీఆర్ తెరపైకి తెచ్చిన రాజీనామా అస్త్రం తెలంగాణలో మరోసారి చర్చనీయాంశంగా మారింది.



## నేడు కొమురవెల్లి మల్లన్న
# 'పట్నంవారం'

చేర్యాల(జనగామ): కొమురవెల్లి క్షేత్రం పట్నంవారానికి సిద్ధమైంది. మల్లన్న బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టం నేపథ్యంలో శనివారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన వేలాదిమంది భక్తులు తరలివెళ్లనున్నారు. లక్షలాది మంది తరలివచ్చే మహాజాతర ప్రారంభానికి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.
పట్నంవారం అంటే..
సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నంవారంగా పిలుస్తారు. మల్లన్న యాదవుల ఆడబిడ్డ అయిన మేడలాదేవిని వివాహమాడిన నేపథ్యంలో యాదవులకు ఈవారం అత్యంత ప్రీతికరం.

హైదరాబాద్‌కు చెందిన యాదవ భక్తులు శనివారం ఇంటిల్లిపాదిగా అక్కడకు చేరుకుంటారు. కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోకుండానే స్వామివారిని నేరుగా ధూళి దర్శనం చేసుకుంటారు. ఆదివారం తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించి పుణ్యస్నానమాచరిస్తారు. బోనం తయారుచేయడానికి స్థానికంగానే కూరగాయలు, మట్టికుండలు కొనుగోలు చేస్తారు.
మల్లన్నకు బెల్లంపాయసంతో బోనం తయారుచేసి పట్నంవేసి సహంఫక్తి భోజనం చేస్తారు. స్వామివారిని దర్శించుకుని ఒడిబియ్యాం సమర్పిస్తారు. అలాగే స్వామివారి తోబుట్టువు అయిన ఎల్లమ్మకు బోనాలు నివేదిస్తారు. మరుసటి రోజైన సోమవారం హైదరాబాద్‌కు చెందిన యాదవ పూజారుల సంఘం ఆధ్యర్యంలో పెద్దపట్నం వేసి అగ్నిగుండాలను దాటుతారు. తరువాత వచ్చే ఆదివారాన్ని లష్కర్ వారంగా పిలుస్తారు.

## పెండింగ్ ప్రాజెక్ట్‌లపై కేంద్ర
# అటవీశాఖ సమీక్ష

ఇందులో భాగంగా నగరానికి వచ్చిన కేంద్ర బృందం.. తెలంగాణలో అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో ఆగిపోయిన ప్రాజెక్టులపై చర్చించారు.గత గురువారం (జనవరి 16) ఢిల్లీలో కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను రేవంత్ కలిసి చేసిన వినతిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. వెంటనే అటవీ అనుమతుల కారణంగా నిలిచిన ప్రాజెక్టులపై సమీక్ష చేయాలన్న కేంద్రమంత్రి ఆదేశాల మేరకే కేంద్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ జితేంద్ర కుమార్ హైదరాబాద్‌కు వచ్చి అరణ్య భవన్‌లో సమీక్ష చేపట్టారు. జితేంద్ర కుమార్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, రూరల్ డెవలమెంట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.కాగా.. తెలంగాణ అభివృద్ధిలో సీఎం రేవంత్ రెడ్డి మార్క్ కనిపిస్తోంది. అభివృద్ధి విషయంలో కేంద్రంతో భేషజాలు ఉండవని పలుమార్లు రేవంత్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. గత పదేండ్లు కేంద్రంతో పేచీలు పెట్టుకొని తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ సహకరించలేదని.. ఫెడరల్ స్ఫూర్తికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెండింగులో ఉన్న ప్రాజెక్టుల విషయంపై కేంద్రంతో మాట్లాడాలని పది రోజుల క్రితం రాష్ట్ర అటవీ శాఖ అధికారులను రేవంత్ ఆదేశించించారు. అవసరమైతే తానే వచ్చి కేంద్రమంత్రితో మాట్లాడుతానని అధికారులకు చెప్పారు. అనుకున్న విధంగానే కేంద్రమంత్రిని సీఎం రేవంత్ కలవడం.. దానికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించడం.. రాష్ట్రానికి కేంద్ర అటవీశాఖ అధికారులు రావడం చకచకా జరిగిపోయాయి. సీఎం చూపిన చొరవ వల్లే డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ వచ్చారని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.

## తెలంగాణతో కలిసి పనిచేసేందుకు
# సింగపూర్ మంత్రి ఆసక్తి

కావడానికి సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్ సానుకూలంగా స్పందించారు. నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్, పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి నిర్వహణ తెలంగాణ ప్రణాళికలపై కలిసి పనిచేయడానికి సింగపూర్ మంత్రి ఆసక్తి చూపారు.
రౌండ్ టేబుల్ మీటింగ్..
అలాగే.. సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్‌తో తెలంగాణ ఐటీ ఇండస్ట్రీ మినిస్టర్ శ్రీధర్ బాబు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమల స్థాపన అవకాశాలపై మేధోమథన చర్చ నిర్వహించారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్ సాధించిన అభివృద్ధి, ఉత్తమ పద్ధతులు, నేర్చుకున్న పాఠాలను ఎస్ఎస్ఐఏ ప్రతినిధులు వివరించారు. ప్రపంచ పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పరిశ్రమలకు ఆహ్వానం పలికారు.

తెలంగాణ ఆహ్వానానికి ఎస్ఎస్ఐఏ సానుకూలంగా స్పందించింది. ఈ ఏడాది చివర్లో హైదరాబాద్‌ను సందర్శించి, అవకాశాలను ఎస్ఎస్ఐఏ బృందం పరిశీలించనుంది. సింగపూర్‌కు చెందిన దిగ్గజ సెమీ కండక్టర్ ఇండస్ట్రీల ప్రతినిధులు, ఎస్ఎస్ఐఏ చైర్మన్ అప్లైడ్ మెటీరియల్స్, ఇంక్. రీజినల్ ప్రెసిడెంట్ బ్రియాన్ టాన్, ఎస్ఎస్ఐఏ వైస్ చైర్మన్, గ్లోబల్ ఫౌండ్రీస్ సింగపూర్ సీనియర్ వీపీ టాన్ యూ కాంగ్, ఎస్ఎస్ఐఏ కార్యదర్శి ఇన్ఫినియన్ టెక్నాలజీస్ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎండీ సీ.ఎస్ చువా హాజరయ్యారు.
తొలిరోజు ఇలా...
కాగా.. సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిరోజు పర్యటన కూడా విజయవంతంగా సాగింది. సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం భేటీ అయ్యారు. అదేవిధంగా ఐటీఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్‌కు సహకారం కోసం ఐటీఈతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది తెలంగాణ ప్రభుత్వం.

# ఫార్ములా ఈ కేసు.. ఏసీబీ ముందుకు ఆ కంపెనీ ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 18: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ విచారణకు ఎస్ నెక్స్ట్ జెన్ కంపనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిను ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. 2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందంపై కంపెనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నిస్తోంది. సీజన్ 9, తర్వాత రేస్‌ల నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకోవడంపై ఆరా తీస్తున్నారు. సీజన్ 9 మిగతా రెండు విడతల డబ్బులు ఎందుకు చెల్లించలేదో అని అడిగి తెలుసుకుంటున్నారు.సీజన్ 9 కోసం కేవలం ఒక దఫా రూ.30 కోట్లు మాత్రమే గ్రీన్‌కో చెల్లించింది. మిగతా రెండు విడతల డబ్బులు ఎఫ్ఈవోకు గ్రీన్‌కో ఎగ్గొట్టింది. సీజన్ 10 తో పాటు నాలుగు సీజన్‌లకు ఒప్పందం చేసుకున్నప్పటికీ ఎందుకు వెనక్కి వెళ్లిందో అని నెక్స్ట్ జెన్ కంపనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నించనుంది. అగ్రిమెంట్ ఉల్లంఘనకు ప్రధాన కారణం ఏంటో అని గ్రీన్‌కోను క్వశ్చన్ చేయనుంది. బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన ఎలక్టొరల్ బాండ్స్ తేదీలపైనా ఏసీబీ దృష్టిసారించింది.కాగా.. ఫార్ములా ఈ కార్ రేసింగ్ సంబంధించి ఎస్ నెక్స్ట్ జెన్ కంపెనీ ప్రతినిధులకు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. దీంతో ఈరోజు ఉదయం 10 గంటలకు ఏసీబీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. ఇతర రాష్ట్రం నుంచి వస్తున్న క్రమంలో ఫ్లైట్ డిలే కావడంతో ఏసీబీ అధికారుల అనుమతి తీసుకుని మధ్యాహ్నానికి సదరు కంపెనీ ప్రతినిధులు విచారణకు వచ్చారు. సీజన్ 9 నిర్వహణకు సంబంధించిన ఒప్పంద పత్రాలు, సీజన్ 10 నుంచి ఎందుకు వైదొలిగారు అనే అంశాలపై కంపెనీ ప్రతినిధులను వివరాలు అడిగి.. వారు ఇచ్చే స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనుంది ఏసీబీ. రూ.55 కోట్లు ఎఫ్ఈవో కంపెనీకి బదిలీ అయిన తర్వాత.. సీజన్ 10ను నిర్వహించేందుకు ఎఫ్ఈవో కంపెనీ కూడా నిరాకరించడంతో.. ముందస్తు ఒప్పందాలను కూడా ఉల్లంఘించారని ప్రభుత్వం భావిస్తోంది. 2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందానికి సంబంధించి డాక్యుమెంట్లతో ఎస్ నెక్స్ట్ జెన్ కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు.

ఒప్పందాల వివరాలు, స్పాన్సర్‌షిప్, ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత నష్టం వాటిల్లిదనే దానిపై ఏసీబీ విచారిస్తోంది. అవసరం అనుకుంటే మరోసారి కూడా విచారణకు రావాల్సి ఉంటుంది. మధ్యాహ్నం నుంచి విచారణ ప్రారంభమైన నేపథ్యంలో ఈరోజు సాయంత్రం 5, 6 గంటలకు విచారణ ముగియనుంది. సమయం తక్కువగా ఉన్న తరుణంలో మరోసారి విచారణకు రావాల్సిందిగా కంపెనీ ప్రతినిధులకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కేటీఆర్‌లను ఏసీబీ విచారణ జరిపి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన నేపథ్యంలో వారి స్టేట్‌మెంట్ ఆధారంగా కంపెనీ ప్రతినిధులను ఏసీబీ విచారిస్తోంది. అలాగే కేసులో అనుబంధ కంపెనీలు ఉన్నందున వాటికి కూడా నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని ఏసీబీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

## రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 19 (అక్షరంన్యూస్)**

తెలంగాణా రాష్ట్ర ప్రజల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీలో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే ప్రక్రియను కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అధికారులు చేపట్టే ఇంటింటి సర్వే లో ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉపాధి హామీ లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వంటి పథకాలపై అధికారులు సర్వే జరుపుతున్నారని, అధికారులకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకరించాలని కొత్వాల అన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి ఆయా పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామా సభలు నిర్వహించి, లబ్దిదారులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 26 వ తేదీ నుండి గుర్తించిన అర్హులైన ప్రజలకు, లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారన్నారు. సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు, సర్వే అధికారులకు సహకరించి తమ వంతు సహకారం అందించాలని కొత్వాల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిన ఆరు గ్యారంటీలలో రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ గృహాలు మంజూరు వంటి పథకాలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు నిలవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జి. వివేక్, మండల అభివృద్ధి అధికారి కె. విజయభాస్కర్ రెడ్డి, ఏపిఎం ఎన్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, వెలుగు సిసిజి పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం



వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, పులి సత్యనారాయణ, రాపోలు ఆనంద్, దారా జాన్, ప్రేమ్ కుమార్, అజిత్, శ్రీనివాసరెడ్డి, వందరోజుల శ్రీను, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం

## -శ్రీపాద ట్రస్ట్ ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తాం
## -శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 18 అక్షరం న్యూస్:**

శ్రీపాద ట్రస్టు ద్వారా మంథని నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తామని క్రీడలో గెలుపోవడానికి సహజమని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శీను బాబు అన్నారు. శనివారం శ్రీ పాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు శ్రీను బాబు అందజేశారు. శనివారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థకు చెందిన రాణి రుద్రమదేవి స్టేడియంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి గౌరవ శ్రీ శ్రీపాద రావుస్మారకార్థం నిర్వహించారు. మంథని డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు హాజరై టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించగ టాస్ గెలిచి బాటింగ్ ఎంచుకున్న అల్ రహీం టీం 12 ఓవర్లలో 96 పరుగులు చేయగా తదుపరి బాటింగ్ చేసిన బోయిన్ పేట్ శివ టీమ్ 46 పరుగుల వద్ద ఓవర్లు ముగిసే సరికి 50 పరుగుల తేడాతో ఓడిపోయింది విజేతలు గా నిలిచిన అల్ రహీం టీమ్ బహుమతులు దుద్దిల్ల శ్రీను బాబు
మొదటి బహుమతి 30016 రూపాయలు
రెండోవ బహుమతి 15016 క్రీడాకారుల బహుమతి ప్రదానం చేసారు .



-యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ కన్నవారికి పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని శ్రీను బాబు అన్నారు. క్రీడల్లో గెలపోటములు సహజమని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడమే కర్తవ్యం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో తోట చెంద్రయ్య,ఆరెల్లి కొమురయ్య గౌడ్,బర్ల శ్రీను,మోత్కూరు అవినాష్ గౌడ్,కాటం సత్యం,ముస్త్యాల శ్రీనివాస్, కొరకొప్పుల తులసి రామ్ గౌడ్,కోట రవీందర్ రెడ్డి,కొప్పులు గణపతి,దాసరి శివ,తీగల సమ్మయ్య,బంకు మల్లేష్,బోగి సంజీవ్,మట్ట రాజకుమార్,గాజు రఘుపతి,అంజి,తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి

**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 18 :**

సమాజమే నా దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే నినాదంతో మార్చి 29,1982 పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ పార్టీని స్థాపించి 9 నెలలు తిరగకుండానే తెలుగు ప్రజల అధరఅభిమానాలతో ఎన్నికల్లో గెలిచి టిడిపి పార్టీని అధికారం లోకి తెచ్చిన ఘనత ఒక్క ఎన్టీఆర్కు దక్కిందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్కా రామచంద్రయ్య (చంద్ర బాబు)అన్నారు.శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్కా రామచం ద్రయ్య(చంద్రబాబు) ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయగా టీడీపీ పార్టీ శ్రేణులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమా లవేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలను పట్టి పీడీస్తున్న పటేల్,పట్వారి వ్యవస్థను నిర్మూలించి,పాలన ప్రజలకు చేరువ చేసేందుకు మండల వ్యవస్థను నెలకొల్పిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. మహిళలకు సమనా హక్కులు కల్పించాలానే సదుద్దేశంతో మహిళా రిజర్వేషన్ల అమలును బలపరిచిన ఘనత కూడా ఎన్టీఆర్ కే దక్కిందన్నారు.ఎన్టీఆర్ హయాంలో విద్య, వైద్యం,పేదల కు పక్కా ఇండ్లు,వృద్ధప్య పింఛన్, ఉచిత కరెంటు అందించడం జరిగిందన్నారు.పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలానే లక్ష్యంతో ఎన్టీఆర్ అహర్నిశలు పనిచేశారని వారు గుర్తు చేసారు.ఎన్టీఆర్ పాలన తెలుగు ప్రజలు ఎవరు మర్చిపోలే రని అన్నారు.కార్యక్రమంలో టిడిపి పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి ఎడ్ల మల్లేశం, మైనార్టీ సెల్ నాయకుడు మహమ్మద్ జహంగీర్,ఉమ్మగొని నరసయ్య,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొంగరి నర్సింగరావు,



టీడీపీ జిల్లా నాయకులు కొమరాజి తానాజీ,ఈర్య నాయక్ శ్రీహరి,శ్రీనివాస్,మల్లేశం, యాదగిరి,నరసయ్య,రవి,ఉమేష్, యాదగిరి,దశరథ,చక్రపాణి, చంద్రమౌళి,ఇమ్మడిశెట్టి నాగేష్, యాకన్న,బక్కయ్య,వెంకట రమణ,మధుసూదన్,యాదగిరి, బుచ్చన్న,శ్రీనివాస్,అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు

## మండల రెవెన్యూ అధికారి సత్యనారాయణ

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి18 (అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడానికి అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని మండల రెవెన్యూ అధికారి సత్యనారాయణ అన్నారుశనివారం గంగారం మండలం కోమట్లగూడెం కామారం గ్రామ పంచాయితీలలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను మండల రెవెన్యూ అధికారి సత్యనారాయణ స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు మండలం లో సర్వే ప్రక్రియ విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొని వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్



అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్యలు వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు
ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీనియర్ అసిస్టెంట్ రవీందర్ వ్యవసాయలు ఎఓ రాంబాబు ఎఇఓ ధర్ నేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొట్టుమిట్టాడుతున్న రోగి వెంకటేశ్వర్లు కు అండగా ఉంటాం..

## మున్నూరుకాపు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ.

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 అక్షరంన్యూస్**



పెద్దపేగు మార్పిడి శాస్త్ర చికిత్స చేయించుకుని ఖమ్మంలోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న పెంటికల వెంకటేశ్వర్లు కు,ఆయన కుటుంబానికి అండగా ఉంటామని మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ నేతలు ప్రకటించారు.శనివారం ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్ లో కోమ దశలో ఉన్న రోగిని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు,సంఘం సీనియర్ నాయకులు తోట రామారావు,పట్టణ అధ్యక్షులు మదూరి పూర్ణ,సంఘం నాయకులు ముత్యం ఉప్పలరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హన్మంతరావు, బిఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు,ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల సీపీఐ నాయకులు పెదమళ్ల వెంకటేశ్వరరావు, ఆదర్శ ఉపాధ్యాయుడు లేడిబోయిన గోపాల్ రావు తదితరులు పరామర్శించారు.రోగి వెంకటేశ్వర్లు కు అండగా ఉంటామని ప్రకటించారు.
అలాగే భార్య,బిడ్డలను ఓదార్చారు.ఖమ్మం జిల్లాకొనిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి చెందిన పెంటికల వెంకటేశ్వర్లు సూతరి కూలీగా పనిచేస్తూ,తన భార్య ఇద్దరు ఆడపిల్లలను పోషిస్తున్నారు.15 రోజుల క్రితం అనారోగ్య స్థితిలో ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్ లో జాయిన్ అయ్యాడు.డాక్టర్లు వైద్య



పరీక్షలు చేసి తక్షణమే పెద్ద పేగు మార్పిడి శాస్త్ర చికిత్స చేశారు.ఐదుగురు డాక్టర్ల బృందం ఐదు గంటలు శ్రమించి చెడిపోయిన పెద్ద పేగు ను తొలగించేశారు.వైద్యానికిఅత్యధిక ఖర్చు కావడంతో ఆరోగ్య హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సుమంత్ మానవతా దృక్పథంతో ఆలోచించి, డాక్టర్ల బృందంతో వైద్య సహాయాన్ని అందజేస్తున్నారు.కానీ ఇంకా నెల రోజులపాటు అత్యవసర విభాగంలోనే ఉంచి ఆయనకు వైద్య సేవలు అందించాల్సి ఉందని డాక్టర్లు తెలిపారు.ఈ స్థితిలో చేతిలో చిల్లిగవ్వ లేక ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ, హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగి ని నేతలు పరామర్శించారు.
వెంకటేశ్వర్లు కుటుంబానికి మున్నూరు కాపు సంక్షేమ సంఘం జిల్లా కమిటీ అండగా ఉంటోందని తెలిపారు.డాక్టర్లతో మాట్లాడి,రోగి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో రోగి వెంకటేశ్వర్లు ను పరామర్శిస్తున్న మున్నూరు కాపు సంఘం ఖమ్మం జిల్లా నేతలు ఆకుల గాంధీ,పార నాగేశ్వరరావు తదితరులు...

# పాల్వంచ మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించిన..రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

## జగన్నాధపురం లో నెట్ సెంటర్ ప్రారంభించిన కొత్వాల..



**భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 19 (అక్షరంన్యూస్)**



పాల్వంచ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. బసవతారకం కాలనీ లో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో పాల్గొని, సర్వే ప్రక్రియను పరిశీలించారు. జగన్నాధపురం లో పెద్దమ్మతల్లి నెట్ సెంటర్ ను ప్రారంభించారు. కేశవపురం కాంగ్రెస్ నాయకులు గంధం సతీష్ ఇటీవల అనారోగ్యంతో ఉండగా, కొత్వాల ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జి. వివేక్, మండల అభివృద్ధి అధికారి కె. విజయభాస్కర్ రెడ్డి, ఏపిఎం ఎన్ .రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కోండం పుల్లయ్య, దుర్గాల నర్సింహారావు, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, గంధం సతీష్, కాపర్తి వెంకటాచారి, శ్రీలత రెడ్డి, బ్రహ్మచారీ, పులి సత్యనారాయణ,
కామచారి, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్ర ను విజయవంతం చేయండి..

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వైరా నియోజకవర్గ కమిటీ చైర్మన్ మాదినేని సత్యనారాయణ

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 19 (అక్షరంన్యూస్)**



వైరా లో ఉద్యమకారుల సమావేశంలో మాదినేని సత్యనారాయణ పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా మాదినేని సత్యనారాయణ పోశం శ్యామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది . 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశల లో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు . గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు . సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది . ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు .

# సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్జీ 3 జిఎం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 18 అక్షరం న్యూస్:**

ఆర్జి-3 జి ఎం కార్యాలయం ఆవరణంలో శనివారంసింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం రఘుపతి, జనరల్ సెక్రెటరీ ఆంతోటి నాగేశ్వరరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, ఆర్జీత్రీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ జనవరి 18 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధిలో భాగంగా టియుఎఫ్ఐడిసి నిధుల ద్వార చాకలి ఐలమ్మ విగ్రహం నుండి జెండాచౌరస్తా వరకు జెండా చౌరస్తా నుండి సుభాష్ నగర్ చౌరస్తా వరకు జరుగుతున్న పనులను శనివారం రోజున పరిశీలించారు ఎమ్మెల్యే విజయరమణరావు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులు అభివృద్ధి చేసుకోవడం జరుగుతుంది అని పనులలో నాణ్యత పాటించాలని ఎక్కడ కూడా పొరపాట్లు లేకుండా చూడాలని గుత్తేదారులను ఆదేశించారు పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ నూతన కార్యాలయాన్ని అకస్మికంగా పరిశీలించారు ఇటీవల గ్రూప్ 4 ద్వారా ఎంపికైన ఉద్యోగులు పూల బొకేతో ఎమ్మెల్యేను సన్మానించారు వారితో మాట్లాడుతూ ఉద్యోగ కర్తవ్యం సక్రమంగా నిర్వహిస్తూ పెద్దపల్లి పట్టణానికి మంచి పేరు తేవాలని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏసిపి గజ్జి కృష్ణ సిఐ ప్రవీణ్ ఎస్ఐ లక్ష్మణరావు కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య భూతగడ్డ సంపత్ పాగాల సోనీ శ్రీకాంత్ తుముల సుభాష్ తాడూరి పుష్పకళా శ్రీమాన్ పైడ పద్మ రవి బొంకురి భాగ్యలక్ష్మి సన్నీ మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# తల్లాడ మండల ఫోటోగ్రాఫర్ల అధ్యక్ష ఎన్నిక...

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 18 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కొత్త అధ్యక్షుడిగా గుమ్మా రామకృష్ణను, కార్యదర్శిగా అయిలూరి రామశేషి రెడ్డి, కోశాధికారిగా రుద్రాక్ష సురేష్ ను. స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.కె హుస్సేన్ అధ్యక్షతన ప్రమాణస్వీకారాలు చేయించి. అసోసియేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు . నాగేశ్వరరావు మరియు తల్లాడ మండల
ఫోటో అండ్ వీడియోగ్రఫీ మిత్రులు అందరూ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి..

**వన్ స్టూడెంట్, వన్ టీచర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన.. జిల్లా అడిషనల్ కలెక్టర్ డా" పి. శ్రీజ, డిఇఓ సోమశేఖర శర్మ**

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 18 (అక్షరంన్యూస్)**

వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలోని వన్ స్టూడెంట్, వన్ టీచర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ డా" పి.శ్రీజ డిఇఓ సోమశేఖర శర్మ పరిశీలించారు.

నారపునేనిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకే ఒక విద్యార్థినికి ఒక ఉపాధ్యాయురాలతో పాఠశాల నిర్వహిస్తుండగా ఇటీవల కాలంలో ప్రసార మాధ్యమాలలో విస్తృత ప్రచారం కావడంతో ప్రాథమిక పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. గ్రామంలో ఉన్న విద్యార్థులంతా కార్పొరేట్ విద్య కోసం సుదూర ప్రాంతానికి వెళ్తుండగా ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయి విద్యార్థుల హాజరు శాతం పడిపోయింది. దీంతో ఒకే ఒక విద్యార్థిని మిగిలిపోయింది. అయినా ప్రభుత్వం ఉపాధ్యాయురాలిని కొనసాగిస్తూ పాఠశాల ను నడిపిస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలలను మూసివేయకూడదనే ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ రెండు రోజులపాటు గ్రామంలో పర్యటించి మరో ముగ్గురు విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీజ పాఠశాలను పరిశీలించి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతామని తెలిపారు. జిల్లాలో మూతపడ్డ పాఠశాలను సైతం తెరిపించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తామని గ్రామీణ ప్రాంత ప్రజలు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సోమశేఖర్ శర్మ, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఎండిఓ



పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం విద్యుత్ ఎస్ఇ కి ఆర్టిజన్ జేఏసీ మెమోరాండం..

**20వ తేదీ నుండి నిరాహార దీక్షలు ప్రారంభం**

**ఆర్టిజన్ల కన్వర్షన్ వెంటనే చేయాలి**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరంన్యూస్)**

విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి పని చేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్ , కంప్యూటర్ ఆపరేటర్లు ను ఆర్టిజన్ అనే పేరుతో సంస్థలో విలీనం చేసుకుని 6సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు వారికి ఎలాంటి పూర్తిస్థాయి ఉద్యోగ హక్కులు ఇవ్వలేదు . ఇకనైనా హక్కులు ఇవ్వాల్సినదిగా కోరుతూ అర్హత బట్టి వివిధ పోస్టులలో కన్వర్షన్ చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర వ్యాప్తము గా ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజులు ఎస్ఇ ఆఫీసుల వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగనున్నాయి . వీటికి మద్దతు కోరుతూ అధికారులకు కార్మిక నాయకులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది . ఈ



కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఎస్ఈ.సురేందర్ , డివిజనల్ ఇంజనీర్లు రామారావు , నాగేశ్వరరావు , ట్రాన్స్కో స్ ఈ వారికి వినతి పత్రంములు ఇవ్వడం జరిగింది . యూనియన్లకు అతీతంగా జరిగే రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసినదిగా జేఏసీ చైర్మన్ గంట శ్రీనివాసరావు పిలుపునివ్వడం జరిగింది . అనేక సంవత్సరాలు తరబడి విద్యుత్ శాఖలో ఎదుగు బోదుగు లేకుండా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకి ఏపీఎస్సీబీ రూల్స్ అమలు చేసి , కన్వర్షన్ చేయాలని సంస్థలో అవకాశం కల్పించాలని దీనికి అందరూ కలిసి రావాలని తెలియజేయడం జరిగింది . ఈ ప్రభుత్వమైన ఆర్టిజన్ ల బాధలు అర్థం చేసుకుని తగు న్యాయం చేయాలని కమిటీ కోరినది. ఈ కార్యక్రమంలో చైర్మన్ గంటా శ్రీనివాసరావు , శ్రీకాంత్ , ఎల్. వి కృష్ణారావు , సంధ్య , కైరున్నీస , స్వప్న , నాగలక్ష్మి , రజిని , హరిత , గ లు పాల్గొన్నారు . వివిధ కార్మిక సంఘ నాయకులైన టీ.శేషగిరి రావు , ఎం .సత్యనారాయణ రెడ్డి ,ఎం.ప్రసాద్ , ముడిక శ్రీనివాస్ , బి.ఉపేందర్ , చెన్నారావు తదితరులను కలిసి మద్దతు ఇవ్వవలసినదిగా వారు కోరారు.

# మాజీ జడ్పీటీసీ జీవీఆర్ పిలుపుతో మానవత్వం చూపిన రిలే ఏ కార్మికులు

**– పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత**

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 18 అక్షరం న్యూస్:
కల్వచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారిది నిరుపేద కుటుంబం ఇద్దరు చిన్నపిల్లలతో కూలి పని చేస్తూ ఉద్యోగం సాధిస్తుందని భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వీరి కుటుంబ పరిస్థితిని లయన్స్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్,మాజి జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి ఇట్టి విషయాన్ని ఓ సి పి లో పనిచేస్తున్న ఎంపటి శశి కుమార్ కు క్లబ్ మెంబర్ మేకల మారుతి ద్వారా వివరించగా వారు వారి యొక్క మిత్రబృందంతో చర్చించి నిరుపేద కుటుంబానికి ఇలాగైనా సహాయం చేయాలని అందరు ఒక బృందంగా ఏర్పాటు చేసి ఏడు వేల విలువ గల నిత్యవసర వస్తువులను మరియు నడెం చందన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా 2000 పిల్లల దుస్తులు కోసం ఆర్థిక సహాయం ఒసీపీ టు ,రిలే ఎ కార్మికులు ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విషయం చెప్పగానే స్పందించిన ఓ సి పి టు రిలే ఏ కార్మికులకు లయన్స్ క్లబ్ తరుపున మరియు మా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీరు చేసిన ఈ




సహాయం ఆ కుటుంబానికి ఎంతో ఆసరా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య , బిరం సంజీవ్,మగ్రి సంతోష్,పిడుగు సురేష్, దోమ రమేష్ , ఇందురి భాస్కర్ రావు, అనవెన శ్రీనివాస్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 18(అక్షరం న్యూస్):**

లక్షలాదిమంది సమ్మేళనమే జాతర అని, దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ నెలకొందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల్లో పంట చేతికొచ్చి సంక్రాంతి సంబరాలు తెచ్చిందన్నారు. తెలంగాణలో సంక్రాంతి పర్వదినం పక్షం రోజులు మొక్కులు చెల్లించుకునే కాలమన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి వేడుకల్లో భాగంగా వీరభద్ర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో ప్రజలు ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ జెడ్పిటిసి వంగ రవి, మండల అధ్యక్షులు సురేందర్, మాజీ ఎంపీపీలు అనిత రమేష్, సంఘ సంపత్, నాయకులు ఏనుగు సత్యవతి, మాడిశెట్టి కుమారస్వామి, కృష్ణమూర్తి, దార్న శ్రీనివాస్, గుడికందుల రాజు, జక్కుల రాజు, పూర్ణచందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రేణుక చౌదరి ని కలిసిన బాదవత్ సైదులు నాయక్ ..

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 18 (అక్షరంన్యూస్)**

కేంద్ర మాజీ మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ని సూర్యాపేట7 హొటల్ నందు మర్యాదపూర్వకంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదవత్ సైదులు నాయక్ మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# దొంతికుంట చెరువుని త్వరలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం..

**దొంతికుంట చెరువు పరిసరాలను పరిశీలించిన రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే జారె**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరంన్యూస్)**

శనివారం అశ్వారావుపేట మండలంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తరణ పనులను రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా దొంతికుంట చెరువు పరిసరాలు పూర్తిగా పరిశీలించి త్వరలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా నిధులు కేటాయించి అన్ని హంగులతో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. అశ్వారావుపేట త్వరలో మున్సిపాలిటీ గా మారుతున్న తరుణంలో దొంతికుంట చెరువును అందంగా తీర్చిదిద్ది మండల ప్రజలకు కానుకగా అందిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# వైరా లో కెనరా బ్యాంక్ బ్రాంచి ప్రారంభం ..

**ఏజిఎం కె ఎస్ మాధవి హాజరు...**





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 18 (అక్షరంన్యూస్)**

విద్యా, వ్యాపార రంగాలు విస్తరిస్తున్న వైరా పట్టణం లో బస్టాండ్ కు అతి సమీపం లో మధిర రోడ్డులో శనివారం కెనరా బ్యాంక్ బ్రాంచి ని ప్రారంభించారు. బ్యాంక్ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ కె ఎస్ మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది తో పూజలు నిర్వహించిన అనంతరం ఖాతాదారుల సమావేశం లో మాధవి మాట్లాడారు. వైరా ప్రాంతం పూర్తిగా వ్యవసాయాధారిత మై ఉన్నందున రైతుల కు ప్రత్యేక సేవలు అందిస్తామని అన్నారు. గృహ నిర్మాణాలకు ,వాహన కొనుగోలుకు రుణాలు ఇస్తామన్నారు. బంగారు నగల పై రుణాలు ఇస్తామన్నారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల పై తమ పరిధిలో రెండు లక్షల వరకు, ఆ పరిధి దాటితే మార్టిజ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. బాలల సేవింగ్స్, విద్యా రుణాలు ఇవ్వనున్నట్లు మాధవి వివరించారు. ఖాతాదారుల అవసరాల మేరకు త్వరలో లాకర్ సౌకర్యం కల్పిస్తామని వివరించారు. హాజరైన భవన యజమానులు నలజాల సత్యనారాయణ ఉదయశ్రీ లను, ఖాతాదారులను బ్యాంక్ సిబ్బంది శాలువాలు పూల గుచ్చాలతో సత్కరించారు. కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ టి చక్రధర్, డి ఎం మైలారప్ప డి ఎం అలోక్ మిశ్రా ,సిబ్బంది పాల్గొన్నారు.

# మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

**విలేకరుల సమావేశంలో బాధితులు**



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరంన్యూస్)**

కొంతమంది వ్యక్తులు పథకం ప్రకారం తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి మోసానికి పాల్పడ్డారని అటువంటి వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మలపల్లి ప్రవీణ్, మధ్యల నటరాజ్, కోనేరు ప్రసాద్, కొంకుల రాధాకృష్ణ మాట్లాడుతూ... గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్ లో మొత్తం 12 మంది పార్ట్నర్స్ ఉండగా వీరిలో నలుగురు వ్యక్తులు పథకం ప్రకారం ఇద్దరు సాక్షుల సహకారంతో నాలుగు డూప్లెక్స్ విల్లా లను ఓపెన్ ప్లాట్లుగా చూపి రిజిస్ట్రేషన్ చేయించారాని, నివాసం ఉంటున్న విల్లాలను ఓపెన్ ప్లాట్లుగా చూపి రిజిస్ట్రేషన్లను వారికి అనుకూలమైన వారికి రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. మోసం చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ,కష్టపడి సంపాదించిన సొమ్ముతో డూప్లెక్స్ విల్లాలు నిర్మించుకొని నివాసం ఉంటున్న ఇంటిని ఓపెన్ ప్లాట్లుగా చూపి తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్లు చేయించారని ఆరోపించారు. అటువంటి వ్యక్తులను గుర్తించి ఆయా రిజిస్ట్రేషన్ లను తక్షణమే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# మాగంటి అంజలి పార్థివ దేహానికి నివాళులర్పించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు ..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 18 (అక్షరంన్యూస్)**

మిట్టపల్లి గ్రామానికి చెందిన మాగంటి అంజలి ఆనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు పోట్రు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య వారు అంజలి ఆమె మృతదేహానికి సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భర్త నరసింహారావును ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ ఎముకపాటి అప్పారావు, జంగా సిద్ధారెడ్డి, మాగంటి శ్రీనివాసరావు, మేడి నాగేశ్వరరావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

# రాజకీయాలకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్..

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 18 (అక్షరంన్యూస్)**

తల్లాడ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలకే వన్నెతెచ్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని కేతినేని చలపతిరావు, తెలగవరం మాజీ సర్పంచ్ మువ్వా మురళి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ శతజయంతి సందర్భంగా తల్లాడ మండల అంజనాపురం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగొర్ల కృష్ణయ్య కేతినేని వీరామారావు, నల్లగొర్ల నర్సింహా, అనుమోలు వీరయ్య, భూక్య రాము,కృష్ణ, గ్రామ నాయకులు అనుములు వీరయ్య అనుములు కృష్ణయ్య జోగయ్య వెంకటేశ్వర్లు రవి గోపాలరావు
తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలి

**...సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య.**

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 18**

అరు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నపు సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అరులేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పురపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇచ్చే దానిలో నిర్లక్ష్యం చేసింది. కాబట్టే గద్దె దింపారని అన్నారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక సంక్షేమ పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజాపాలనను పటిష్టాత్మకంగా తీసుకొని అందులో దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఆ దరఖాస్తులులో ఆప్షన్ లేకున్నా ఒక తెల్ల పేపరు మీద రాసుకుని దరఖాస్తు పెట్టుకున్న రేషన్ కార్డులు ఇస్తామని అధికారులు ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఒక్కొక్క కుటుంబంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు పెళ్లిళ్లు చేసుకుని వేరే కాపురము పెట్టుకొని జీవిస్తున్నారు. వీరికి రేషన్ కార్డులు లేక సంక్షేమ పథకాలు అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. పురపాలక సంఘ పరిధిలోని ప్రతి వార్డులో 200 వరకు దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రతి వార్డుకు20 నుండి 30 వరకు ఎంపిక చేసినట్లు వదంతులు వినిపిస్తున్నాయి . ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే రేషన్ కార్డు కీలకం కాబట్టి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రేషన్ కార్డులు అర్హులైన అందరికీ అందాలంటే దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు. లేని వెడల పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్. వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న. నక్క సైదులు. బానోతు వెంకన్న. తోట శ్రీనివాస్ .ఎర్ర శ్రీనివాస్. మందుల మహేందర్. బానోత్ ప్రకాష్. తోట యాకయ్య, బానోత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.







# నేరాలకు పాల్పడితే దొరికిపోతామని భయం నిందితుల్లో ఉంటుంది..

**టెక్నాలజీ తాళాలు వాడండి.. సీసీ కెమెరాలు అమర్చండి**
**నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలి: పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,**
**జ్యోతి నగర్ జనవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను అదుపుచేయవచ్చని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా అందుబాటులో ఉంది. చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటివరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నాం. అనునిత్యం మన జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగంగా ఉంటుంది. సైరన్ అలారాలు మీ ఇంటిలోనికి ఎవరైనా చొరబడటానికి ప్రయత్నించినట్లయితే వారి ప్రయత్నంను ఆపే ఒక సమర్థవంతమైన నిరోధకం. అట్టి అలారం శబ్దం రావడం వలన చుట్టూ ప్రక్కల వారిని కూడా అలర్ట్ చేస్తుంది. తద్వారా దొంగతనం చేయడానికి వచ్చిన వ్యక్తి భయపడి తన ప్రయత్నం విరమించు కుంటాడు. నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలి. ఇంటికి తాళాలు వేసి బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా %ూత్‌ఱ ఝ్త్రవట్‌ూశ్రీఖతీఎ వాశీఝని ఖీశీతీ ఎశీఎవం, మీఖ్స్త్రఅవ్‌ఱఎ ూత్‌ఱ ఝ్త్రవట్‌ ూశ్రీఖతీఎ వాఅ ఇశీశీతీం ఖఅఎ ఔఱఅఎశీఎం% పరికరాల సేవలను ఉపయోగించుకోవాలి. తద్వారా చోరీలకు పాల్పడే నిందితుల ప్రయత్నం ను విరామించుకొనేలా ఆకస్మికంగా వాటి నుండి వచ్చే అలారం శబ్దంతో భయం కలిగేలా చేయడం జరుగుతుంది అన్నారు. డోర్ అలారాలు చాలా ప్రభావవంతమైన గృహ భద్రతా పరికరాలు, ఎవరైనా మీ ఇంటి తలుపులు తెరిస్తే లేదా తెరవడానికి ప్రయత్నించినప్పుడు అలారం సౌండ్ తో హెచ్చరిస్తాయి. మీరు మీ ఇంటిలోని అన్ని డోర్‌లకు (గ్యారేజ్ డోర్స్, సైడ్ మరియు బ్యాక్ డోర్స్, గ్లాస్ గార్డెన్ డోర్స్, సెల్లార్ డోర్స్, సేఫ్ డోర్స్, కార్యాలయాలు, గిడ్డంగులు మరియు కర్మాగారాలు వంటి పారిశ్రామిక ప్రాంతాలు, నివాస గృహాలు మరియు గ్యారేజీలు, దుకాణాలు, రెస్టారెంట్లు మరియు హోటళ్లతో సహా వాణిజ్య ప్రాంగణాలు, ఏదైనా నిల్వ ఉంచే సౌకర్యాలు ఉన్న ప్రాంతం లో మొదలైనవి) డోర్, విండో అలారాలను అటాచ్ చేసుకోవచ్చు. అదేవిదంగా మీ ఇంటి చుట్టూ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ కిటికీలపై విండో అలారాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ అలారం సెక్యూరిటీ గ్యాడ్జెట్ అలారం సిస్టమ్, బజర్, బ్యాటరి లు లభిస్తాయి. దీనిని ఎలా ఉపయోగించాలి అనేది సొంతంగా యూట్యూబ్‌లో వీడియోలు చూసి తెలుసుకోవచ్చు అన్నారు. దీని బజర్ ఏకంగా 105 నుండి 110 వరకు డీబీతో మోగుతుంది. చాలా దూరం వరకు ఈ సౌండ్ స్పష్టంగా వినిపిస్తుంది. దీంతో ఎవరైనా లాక్ ,డోర్,విండో తెరిచే ప్రయత్నం చేస్తే వెంటనే అక్కడి నుంచి పారిపోయే పరిస్థితి ఉంటుంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి తదితర ఈ కామర్స్ సైట్స్‌లో ఈ యాంటీ థెఫ్ట్ అలారంలు అందుబాటులో ఉన్నాయి. ధర విషయానికొస్తే కంపెనీ బట్టి రూ. 300 నుంచి రూ. 500లో ఈ గ్యాడ్జెట్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మీడియా సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ దామోదర్, పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్ పెంచాలి




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 18.**

కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్ పెంచాలని వికలాంగుల సంఘం నాయకులు బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహబూబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు సిహెచ్ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం రూ... 300 పెన్షన్ మాత్రమే ఇస్తుందని, కేంద్ర ప్రభుత్వం రూ... 5000 పెంచాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. ప్రతి వికలాంగులకు అంథోదయకార్స్ ఇవ్వాలని, అంగనవాడి పోస్టు బ్లాక్ లాగా పోస్టులు భర్తీ చేయాలని, ఉపాధి కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరించి ఎండగట్టాలని కాంట్రాక్టు పనులలో వికలాంగులకు అవకాశాలు కల్పించి వాటిని పర్మినెంట్ చేయాలి కోరారు. వికలాంగులు ప్రయాణం చేసేటప్పుడు ట్రైన్ లో ఇబ్బందు లకు గురవుతున్నారు. ప్రతి ట్రైన్ ప్రతి ట్రైన్ బోగీలో వికలాంగులకు ప్రత్యేకంగా ఒక గార్డును ఏర్పాటు చేయాలి కోరారు. ఈ సమావేశంలో రడం సారయ్య గౌరమ్మ, సరిత యాకయ్య నాగరాజు వెంకన్న కలమ్మ మనమ్మ పద్మ వీరభద్రం ప్రభాకరు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎన్.సి.ఓ.ఎ. లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 18 అక్షరం న్యూస్:**

రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ. క్లబ్ నందు రామగుండం-3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ల అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్ జి.వెంకటేశ్వర రెడ్డి సతీమణి సునీత వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. వేడుకలలో భాగంగా ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళల ందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఇది మన పూర్వీకులు ఇచ్చినటువంటి గొప్ప సాంప్రదాయమని, దీనిని భవిష్యత్ తరాల వారికి కూడా అందజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తద్వారా సంస్కృతి, సాంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని అన్నారు. ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు సన్మార్గంలో నడుస్తారన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనేందుకు పిల్లలను, తోటి మహిళలను ప్రోత్సహిం చాలన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల బొమ్మలను చక్కగా అలంకరించిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ



సంవత్సరం వేడుకలలో ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ కొలువైన ఏడుకొండల వెంకన్న నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టుకుందన్నారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. బొమ్మల కొలువులో భాగంగా గోదా కల్యాణం ఘట్టం, ఆదివరాహ స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, వినాయకుడు, కృష్ణుడు, తదితర దేవీ దేవతల విగ్రహాలు మరియు ఇతర అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా క్లబ్ పరిసరాలలో వేసిన రంగవల్లులు, పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే వివిధ ఏర్పాట్లు ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి.పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణులను కాపాడటం లాంటి అంశాలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అవగాహన కల్పించేలా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1,2 ఏరియాల సేవా అధ్యక్షురాల్లు అనిత లలిత్ కుమార్, వనజా వెంకటయ్య, లలితా గుప్త, లేడీస్ క్లబ్ కార్యదర్శి సి.హెచ్.గీతారాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, కోశాధికారి ప్రసూన, కమిటీ సభ్యులు లావణ్య, నిఖిత , కోమలి లతో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెనూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండు చెక్కులు అందజేత



**మద్నూర్ / జనవరి 18 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండు చెక్కులు అందించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంగారాం తెలిపారు. శనివారం రోజున గ్రామానికి చెందిన అశోక్ కు 35,000(ముప్పై ఐదు వేల ) రూపాయలు, సాయిలు 13,500(పదమూడు వేల ఐదు వందల ) రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ గ్రామ మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ పటేల్ జమ్ శెట్వార్, కామట్ వార్ సాయి బాబా, మాజీ ఎంపీటీసీ రాములు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండు చెక్కులు అందించారు. చెక్కులు అందుకున్న అశోక్, సాయిలు కుటుంబ సభ్యులు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు, మెనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

# ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల విధుల పని వేళలను మార్చకుండా యధావిధిగా కొనసాగించాలి

## సిఐటియు


**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల విధుల పని వేళలను మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ ఎన్టిపిసి యాజమాన్యాన్ని కోరారు.ఈరోజు ఎన్టిపిసి సిఐటియు ఆఫీసులో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టిపిసి హెచ్ ఆర్ యాజమాన్యం 16/01/25 రోజు నుండి షిఫ్టు మరియు జనరల్ షిఫ్టు సమయాలను మారుస్తూ తేదీ 21/12/24 రోజున సర్క్యులర్ విడుదల చేశారని, అందులో ఎన్టిపిసి ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినట్టు ఉంది,కాంట్రాక్టర్ కార్మికులకు ఆ సర్క్యులర్ తో ఎలాంటి సంబంధం లేదు, కానీ కొన్ని డిపార్ట్మెంట్లలో అధికారులు కార్మికులను మార్చిన సమయాలకు అనుగుణంగా విధులకు రావాలని చెబుతున్నారని, ఇది సరియైనది కాదన్నారు.ఎన్టిపిసి యాజమాన్యం గతంలో చేసుకున్న అగ్రిమెంట్ను అమలు చేయకుండా,కాంట్రాక్ట్ కార్మికులను పలు రకాలుగా, మానసిక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు.కాంట్రాక్ట్ కార్మికుల డ్యూటీ సమయాలను మార్చకుండా, యధావిధిగా పాత పద్ధతిలో కొనసాగించాలని ఎన్టిపిసి యజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు దండ రాఘవరెడ్డి, ఎండి యాకూబ్, కే రాజ్ కుమార్, టి రవీందర్, బి అర్జున్, కే పురుషోత్తం, కే మల్లేష్ పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో కొత్త బస్ డిపో..

## బస్ స్టేషన్ నిర్మాణం -బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి..

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 18 అక్షరం న్యూస్**



CONSTRUCTION OF NEW BUS DEPOTS, BUS STATIONS AND EXPANSION OF BUS STATION

| Sl. No. | Name of Work | Cost. |
|---|---|---|
| 1. | New Bus Depot at Peddapally, Peddapally Dist. a) Hon'ble Minister for Transport Note No. 1429/M(T&BCW)/2024, dt. 22.11.24. b) G.O. No. 915, dt. 03.12.2024 of TR&B(Tr.II) Dept. | Rs. 11.70 Cr. |
| 2. | New Bus Depot at Eturunagaram, Mulugu Dist. a) Hon'ble Minister for Transport Note No. 910/M(T&BCW)/2024, dt. 16.08.24. b) Hon'ble Minister for Transport Note No. 1429/M(T&BCW)/2024, dt. 22.11.24. c) G.O. No. 916, dt. 03.12.2024 of TR&B(Tr.II) Dept. | Rs. 6.28 Cr. |
| 3. | New Bus Station at Mulugu, Mulugu Dist. a) Hon'ble Minister for Transport Note No. 908/M(T&BCW)/2024, dt. 16.08.24. b) Hon'ble Minister for Transport Note No. 1428/M(T&BCW)/2024, dt. 22.11.24. | Rs. 5.11 Cr. |
| 4. | New Bus Station at Huzurnagar, Suryapet Dist. Inspection of Huzurnagar Bus Station on 06.12.2024 by the Hon'ble Minister for Transport & BC Welfare, Hon'ble Minister for Irrigation and Hon'ble Minister for Agriculture and Instructions given for construction of new Bus Station. | Rs. 3.75 Cr. |

హైదరాబాద్ బస్ భవన్ లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్ లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి నియోజకవర్గంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ జీవో నంబర్ 915 ద్వారా అనుమతులు జారీ చేసింది రాష్ట్ర ఆర్టీసీ బోర్డు..బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.పెద్దపల్లి ప్రాంత చిరకాల స్వప్నం అయిన బస్సు డిపో పట్టుబట్టి మంజూరు చేపించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారి పట్ల పెద్దపల్లి ప్రజానీకం హర్షం వ్యక్తపరుస్తున్నారు.పెద్దపల్లి నూతన బస్సు డిపోకు రూ. 11.70 కోట్లను మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, బస్సు డిపో మంజూరు కు సహాయ సహకారాలు అందించిన జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

## రోడ్డు భద్రతా నియమాలు నిబంధనలు పాటించాలి

## - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్



**పెద్దపల్లి టౌన్ జనవరి 18 అక్షరం న్యూస్**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ రాష్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్ హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను కూడా దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ అతివేగం మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ సీట్ బెల్ట్ లేకుండా ప్రయనించుట హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటి సమయాల్లో రోడ్డు ప్రమాదం సంభవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్ ప్రిన్సిపల్ రవీందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర వివరాలు సేకరించాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి18/అక్షరం న్యూస్:-**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలు సేకరించాలని గద్వాల కలెక్టర్ సంతోష్ సూచించారు. శనివారం అయిజ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తున్నారని తహశీల్దార్ జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ సమగ్రంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మద్దిలేటి,ఏఓ జనార్ధన్,ఏఓఇలు, మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 69 మంది మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు..







**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 19 (అక్షరంన్యూస్)**

భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో జీఎన్ ఎం నర్సింగ్ కోర్స్ పూర్తి చేసిన 69 మంది విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్ ద్వారా 'ఒమెగా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ హైదరాబాద్' లో 32 మందికి, కిమ్స్ హాస్పిటల్ సికింద్రాబాద్ నందు 17 మంది, 'భాస్కర మెడికల్ కాలేజ్ హాస్పిటల్ హైదరాబాద్'లో 20 మందిని ఎంపికై నేడు ఉద్యోగ నియామకాలు చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్. కాంతారావు, చైర్మన్ డా.బి. సుబ్బరాజు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించినారు. నర్సింగ్ వృత్తి పవిత్రమైందని, విధి నిర్వహణ బాధ్యతతో చేపట్టాలని, స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకోవాలని విద్యార్థులకు సూచించినారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పొరేట్ హాస్పిటల్స్లో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యం వారికి మరియు ఒమెగా హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్, భాస్కర మెడికల్ కళాశాల - హాస్పిటల్ వారి మేనేజ్మెంట్కు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎన్టిపిసిలో సిపిఎం రాష్ట్ర 4వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**




సిపిఎం, ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీఆధ్వర్యంలో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో సిపిఎం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.. ఈ. సందర్భంగా పార్టీ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి మాట్లాడుతూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. ఈ మహాసభల విజయవంతానికి ఈ ప్రాంత ప్రజలు ఆర్థిక హార్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో 6 గ్యారెంటీలలోతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడిచినప్పటికీ వాగ్దానాల్లో సగం కూడా అమలు చేయలేని పరిస్థితి ఉంది. ఉచిత విద్యుత్తు ఇస్తామన్న ప్రభుత్వం అది కొంతమందికే వర్తిస్తుంది. 60 శాతం మందికి జీరో బిల్లులు రావడం లేదు. 500 కే గ్యాస్ పథకం అనేది కూడా ఎక్కడ ఈ ప్రాంతంలో అమలైనట్టుగా కనిపించడం లేదు. అర్హులైన మహిళలకు ?2500 చెల్లిస్తామన్న ఊసే లేదు. అలాగే స్థానికంగా నివాస ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలు పరిష్కరించాల్సిందిఉంది మేడిపల్లి సెంటర్ లో గత నెల రోజులుగా సిగ్నల్ లైట్లు వెలగడం లేదు ప్రమాదాలు జరుగుతున్నాయిమెడిపల్లి రోడ్ స్ట్రీట్ లైట్స్ కూడా పనిచేయద్మలేదు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు సవరించే 22 జీవోను అమలు చేయకపోగా తగ్గించి 11,300 రూపాయలుగా నిర్ణయించి డ్రాఫ్ట జీవోలు ఇచ్చిన వాటిని సవరించి కనీస వేతనం ?26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తున్నది. అన్ని వర్గాల ప్రజలలో అసంతృప్తి పెరుగుతున్నది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఒకటి రెండు మినహా మిగతా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలు పరిష్కరించాని సీపీఎం డిమాండ్ చేస్తున్నది అయితే సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పైన పోరాడుతుంది. విద్యార్థి, యువజన, మహిళా, వృత్తి దారులు, వ్యవసాయ కూలీలు, రైతులు, అసంఘటిత కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, మైనార్టీలు అన్ని రంగాల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారథ్యం వహించి సిపిఎం పార్టీ నడుపుతున్నది. ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఎం రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరాట కెరటం భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్). కష్టజీవుల పార్టీ సిపిఎం తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలు 2025 జనవరి 25 నుంచి 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, పార్టీ నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవరెడ్డి, తోట రవీందర్, పురుషోత్తం,నాగభూషణం, లక్ష్మయ్య మల్లయ్య, రాజేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర భూ సర్వే చేపట్టాలి..

### కౌలు రైతుల గుర్తింపు కోసం 2011 లైసెన్స్డ్ సాగుదారుల చట్టం అమలు చేయాలి ...

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 19 (అక్షరంన్యూస్)**




వైరా:- నూతన రెవెన్యూ చట్టం 2025 భూ భారతి లో భాగంగా సమగ్ర భూ సర్వే చేపట్టాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.శనివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రైతు సంఘం అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన నూతన ఆర్వో ఆర్ చట్టం భూ భారతి పై జరిగిన రైతు అవగాహన సదస్సు లో రాంబాబు మాట్లాడుతూ భూములు సమస్యలు పూర్తి స్థాయిలో శాశ్వత పరిష్కార కావాలంటే సమగ్ర భూ సర్వే మాత్రమే మార్గం అన్నారు. ప్రస్తుతం సాగు ఆధారంగా సర్వే చేసి భూ భారతి లో భాగంగా భూ ఆధార్ కార్డు ఇవ్వాలి అని బొంతు రాంబాబు అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్ రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల భూమి పార్ట్ బి లో ఉంచి పాస్ పుస్తకాలు మంజూరు చేయలేదు అన్నారు.భూ భారతి నూతన ఆర్వో ఆర్ చట్టం సెక్షన్ 3 జాగీరు రద్దు 1948 ,ఇనాం రద్దు 1955 ప్రకారం ఆ భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించాలి అనే అలోచన విరుమించుకోవాలి అని, ఆ భూములను పేదలు సాగు చేస్తున్నారు వారిని గుర్తించి అర్హులకు పట్టాలు ఇవ్వాలి అని అన్నారు. వైరా మండలం లో 600 ఎకరాల నవాబ్ నజర్దీన్ భూములను రైతులు 80 సంవత్సరాల నుంచి సాగు చేయడం జరుగుతుంది అని సెక్షన్ మూడు ప్రకారం ఈ రైతులకు భవిష్యత్తులో కూడా పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కావడం సాధ్యం కాదని అన్నారు.సెక్షన్ 6 సాదాబైనామాలు 2014 జున్ 2 కంటే ముందు తెల్ల కాగితాలపై జరిగిన క్రయ విక్రయాలకు 2020 అక్టోబర్ 12 నుంచి, నవంబర్ 10 2020 వరకు నెల రోజులు వ్యవధిలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే భూములు రిజిస్ట్రీ చేయబడతాయి అని పేర్కొన్నారు, అలాకాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన డిసెంబర్ 7 తుది గడువు గా గుర్తించి ఐదు ఎకరాల లోపు సాగు భూములకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించాలి, ఐదు ఎకరాల పైబడిన వారికి ఫీజు వసూలు చేసి సాదాబైనామా పరిష్కారం చేయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో లైసెన్స్ రైతుల చట్టం -2011 కౌలు రైతులకు కోసం తీసుకువచ్చారు అని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత చట్టం అమలు చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రక్కన పెట్టింది,ప్రకారం కౌలు రైతులను గుర్తించే విధంగా రుణ గుర్తింపు కార్డు ఇవ్వాలి. దీనివల్ల కౌలు సాగుదారులకు పంట రుణం పంటల బీమా పరిహారం, ప్రభుత్వ పథకాలు మాత్రమే వర్తిస్తాయిఅసైన్డ్ భూములు క్రయ విక్రయాలను రెగ్యులరైజ్ చేయటానికి గత టీఆర్ఎస్ ప్రభుత్వం 2018 లో సవరణ చేసింది, ఆచట్ట సవరణ ప్రకారం 31-12-2017 నాటికి అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన అర్హులైన పేదలకు పట్టాలివ్వాలిసమగ్ర భూ సర్వే చేపట్టాలి అని అన్నారు, పోడు సాగు దారులకు భూ భారతి ఆర్వో ఆర్ చట్టం ప్రకారం పాస్ పుస్తకం, భూ ఆధార్ కార్డు ఇవ్వాలి అని అన్నారు,గత డెబ్బై ఐదు సంవత్సరాల నుంచి రాష్ట్రం లో ఉద్యమాలు ద్వారా సాధించుకున్న భూ హక్కు లను నూతన చట్టం గుర్తించి పాస్ పుస్తకాలు మంజూ రు చేయాలని కోరారు. తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి బొంతు సమత, తోట నాగేశ్వరరావు,రైతు సంఘం వైరా డివిజన్ నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు,సంక్రాంతి పురుషోత్తం వడ్లమూడి మధు, పారుపల్లి శ్రీనాధ్,పాసు గులపాటి చలపతిరావు, బాబు,మాడపాటి రాజేష్, అమరనేని కృష్ణ, నూకల వెంకటేశ్వరరావు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ని సన్మానించిన..

### కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు.



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 19 (అక్షరంన్యూస్)**

ఖమ్మంలోని శ్రీమతి రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయం నందు కాల్వ సుజాత అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు గ్రంధి ప్రవీణ్ కుమార్, తాడికొండ రాము, వైరా మండల కాంగ్రెస్ సేవల అధ్యక్షులు గొండేలా. రవికుమార్ మరియు కాల్వ సుజాత అభిమాన సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం వారు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించడంలో రేణుక చౌదరి కీలక పాత్ర పోషించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్,కట్ల నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న

# రైతు భరోసా,రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం

### క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ బియం సంతోష్ అధికారులకు ఆదేశించారు.

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి18/అక్షరం న్యూస్:-**




మండల పరిధిలోని శనివారం అయిజ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్,అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు.రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ,లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం అయిజ మండలంలోని సర్వే నంబర్లు 913, 930, 518, వడ్డేపల్లి శివారులోని సాగు చేయని భూములను స్వయంగా పరిశీలించారు. కిష్టాపురం గ్రామం లోని పంచాయితి కార్యాలయాన్ని ఆకస్మిక తనికీ చేసి, కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించే సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు జ్యోతి, ప్రభాకర్, ఎంపీడీఓ వెంకటయ్య,జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, ఆర్.ఐ. లు,ఏఈఓలు,పంచాయతీ సెక్రెటరీ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ..

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం..

### పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 18 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. కే గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన 368 మంది లబ్దిదారులకు (?1,012,7500 /- )1 కోటి 12 లక్షల 7 వేల 500 /- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన గౌరవ పెద్దపల్లి శాసనస భ్యులు శ్రీ.చింతకుంట విజయరమణా రావు గారు...ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణా రావు గారు మాట్లాడుతూ...తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం ఆనందదాయకమైన అంశం అని ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని ఇసుక మాఫియా మట్టి మాఫీయా లేకుండా తాను నిక్కచ్చిగా ప్రజలకు ఉచితంగా పంపిణీ సాగిస్తున్నానని మనకు ముఖ్యంగా జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు మంజూరు చేశారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, తహసీల్దార్ రాజ్ కుమార్,నూగిళ్ల మల్లయ్య,సయ్యద్ మస్రత్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కడర్ల శ్రీనివాస్,సమా రాజేశ్వర్ రెడ్డి, సందనావేణి రాజేందర్, చిలుక సతీష్, భూతగడ్డ సంపత్, ధరవేనా నర్సింగ్ యాదవ్, కూర మల్లరెడ్డి కొమ్ము పోచలు,తులా మనోహర్ రావు పట్టణ కౌన్సిలర్లు మరియు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు మరియు సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు మరియు మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగోడి ఆత్మాభిమాన ప్రతీక "ఎన్టీఆర్.. ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 (అక్షరంన్యూస్)**

తెలుగు ప్రజల ఆత్మాభిమాన ప్రతీక ఎన్.టి.ఆర్ అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు. శనివారంమాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఖమ్మం లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి కృష్ణ నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలుగు రాజకీయాలతోపాటు దేశ రాజకీయాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని తెలిపారు. అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే సృష్టి%శీ%చారన్నారు. 1983, 1984, 1985 వరుసగా మూడేళ్లు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్కు దక్కుతుందన్నారు.. ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రామనాథం తాళ్లూరి జీవన్, వాసు, పులిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన నాయకుడు అన్న ఎన్టీఆర్..

### తల్లాడ లో ఘనంగా ఎన్టీఆర్ 29 వ వర్ధంతి వేడుకలు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 19 (అక్షరంన్యూస్)**

తల్లాడ పట్టణం లో కల్లూరు రోడ్ లో గల తెలుగు దేశం పార్టీ దిమ్మె వద్ద యుగ పురుషుడు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌముడు అన్న నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి తల్లాడ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి మండల నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ మూడు అక్షరాల పేరు కాదు, ప్రభంజనం, తెలుగు వారి ఆత్మ గౌరవం ఎన్టీఆర్, ప్రజల గుండెల్లో ఆయన స్థానం దేవుడు, నటుడుగా అయినా నాయకుడిగా అయినా ఎన్టీఆర్ గారే నెంబర్ వన్, తెలుగోడి పవర్ ఢిల్లీకి చూపించింది ఎన్టీఆర్ మాత్రమే, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది ఎన్టీఆర్, మహిళలకు ఆస్థి లో సమాన హక్కు,పక్క ఇల్లు,జనతా వస్త్రాలు,మధ్యాహ్న భోజన పథకం, 2 రూ,, లకే కిలో బియ్యం, దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసినది ఎన్టీఆర్ ఆయన ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మంది పైగా సభ్యత్వలతో అతి పెద్ద కుటుంబ%శీ%గా అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు, కూచిపూడి వెంకటేశ్వరరావు, దుగ్గినేని వెంకటయ్య, యల్లంకి. వెంకటేశ్వర్లు, కొమ్మినేని. సత్యనారాయణ, సరికొండ. శ్రీనివాసరాజు, గుండ్ల. నాగయ్య, మొక్క. క్రిష్ణర్జున్, ఏన్. సురేష్ బాబు (టెంట్ హౌస్ ),బొడ్డు. రామలక్ష్మణ్, రావూరి. రవిప్రసాద్, వడ్డే.నాగేశ్వరావు ,నారపోగు. ప్రసాద్,కొల్లిపొగు. శ్రీనివాసరావు, యూత్ నాయకులు శీలం.రామ నర్సింహా రెడ్డి, పగడాల. నాగార్జున రెడ్డి,కొమ్మూరి. అప్పారావు, యల్లంకి. పుల్లారావు, కాటమనేని. సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..

### – మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 19 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపల్ పరిధిలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టర్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం రాష్ట్ర సహాయ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యేసు రత్నం కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి కార్మికులను పర్మినెంట్ చేసే అంతవరకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల ఒకటో తారీకు నాడు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులపై పని భారాన్ని తగ్గించాలి బస్తీలు రోజు రోజుకు పెరుగుతున్నాయి కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి ఇంట్లో వారికి ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. ప్రతిరోజు కార్మికులకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వహించే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చినట్లుగానే డైలీ వేజెస్ గా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కూడా జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే ఫిబ్రవరి నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ , జిల్లా ఉపాధ్యక్షులు గారపాటి అశోక్ , మున్సిపల్ యూనియన్ నాయకులు రాయపూడి శీను, పిడియాల లక్ష్మయ్య, స్వామి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో స్వర్గీయ ఎన్టీఆర్ 29 వ వర్ధంతి




**హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి 18(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ మండల కేంద్రంలో టిడిపి హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 29 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ "స్వర్గీయ నందమూరి తారక రామారావు చేసిన సంక్షమ పథకాలు రెండు రూపాలకే కిలో బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచెయ్యడం తదితర పథకాలను వివరించారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు వరియోగుల శ్రీనివాస్,మహమ్మద్ షారుక్, వరికోలు రవీందర్, పెరుమాండ్ల మల్లగౌడ్, మహమ్మద్ హాసన్, నర్సిరెడ్డి, వెంకటేష్,పెండ్యాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..

## పొలిటికల్ పై ప్రెస్ విజయం

### – 50 పరుగుల తేడాతో ప్రెస్ జట్టు గెలుపు
### – ఉత్కంఠగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



**రామగిరి, (పెద్దపెల్లి జిల్లా) జనవరి 18 అక్షరం న్యూస్:**

ఉత్కంఠ భరితంగా సాగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పొలిటికల్ జట్టుపై రామగిరి పాత్రికేయుల టీం 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. శనివారం ఉదయం సెంటర్ నరి కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీనుబాబు పాల్గొని ఆడటం ప్రత్యేకంగా నిలిచింది. తోలుతా తాసి గెలిచిన పొలిటికల్ టీం ఫిల్డింగ్ నీ ఎంచుకోగా, ఓపెనింగ్ నుండి పాత కేల టీం పరుగుల వరదను పారించి, పోలిక పొలిటికల్ టీం ఫీల్డర్లను పరుగులు పెట్టించారు. పాత్రికేయుల టీం మొత్తం 10 ఓవర్ లకు గాను 3 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేయగా, తదుపరి బ్యాటింగ్ను ఆరంభించిన పొలిటికల్ టీం 10 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి 66 పరుగులు తీశారు. బౌలింగ్లో పాత్రికేయల జట్టుకు చెందిన నేరెళ్ల ప్రదీప్ నాలుగు వికెట్లు తీయాగ, మ్యాచ్ లో అత్యుత్తమ 56 పరుగులు తీసిన గాజు రఘుపతి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. గెలుపొందిన పాత్రికేయుల జట్టు క్రీడాకారులను ఈ సందర్బంగా దుద్దిళ్ళ శ్రీనుబాబు అభినందించారు.

## వినోదంతో పాటు విధ్యను పంచుతున్న

### -ఇంటర్నేషనల్ మెజీషియన్ సామ్ గుంటి

#### -నవసమాజ నిర్మాణమే జీవిత ధ్యేయం

#### -పిల్లలకు నైతిక విలువలును నేర్పించడానికే జీవితం అంకితం -ప్తపాటులో అద్భుతం. చిటికెలో సంభ్రమాశ్చర్యం..




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి18/అక్షరం న్యూస్:**

–మండల పరిధిలోపెట్టెలో ఉన్న మనిషి క్షణాల్లో మాయమై పిల్లల మధ్యలోకి రావడం. ఖాళీగా ఉన్న పెట్టెలోనికి అమాంతం ఒక వ్యక్తి ప్రత్యక్షం అవ్వడం... వామ్మో ఆ ప్రదర్శనలో ఒక్కో క్షణం పిల్లల మదిలో ఓ అపురూప జ్ఞాపకం. కనురెప్ప పాటులో అద్భుతాలు... చిటికెలో మనుష్యులు మాయం... ఉన్నది లేనట్టుగా లేనిది ఉన్నట్లుగా చూపించడం ఆ కళాకారుని గొప్పతనం. అతడే అంతరాష్ట్రీయ్ జాదూగర్ గుంటి సామ్. అతని ప్రదర్శనలలో లైట్లు, లైట్ మ్యూజిక్లు ఉండవు. అలా అని అతని ప్రదర్శనలు పుష్పక విమానంలా మూకీ మూవీలా అసలే ఉండవు. కనురెప్ప పాటులో జరిగే జిమ్మిక్కులు, కడుపుబ్బా నవ్వించే మాటలు, అందరినీ ఆలోచింప చేసే అర్థవంతమైన సందేశం వెరసి అది ఎవర్ స్పెషల్ సామ్ గుంటీస్ మ్యాజిక్ షో. పిల్లలకు నైతిక విలువలు నేర్పించాలనే ప్రయత్నమే అతనిని ఇంద్రజాలంవైపు నడిపించింది. పిల్లలను ఎలాగైన ఆకట్టుకోవాలనే ఆలోచనే అతనిని మ్యాజిక్ మాన్ గా మార్చేసింది. స్వదేశాన్ని విడిచి విదేశాలకు వెళ్ళాలని ఉవ్విళ్ళూరే సగటు భారతీయ యువత ఆలోచనలకు భిన్నంగా, స్వదేశములోనే ఉండి మాతృదేశం రుణం తీర్చుకోవాలని తీర్మాణం చేసుకుని నవ సమాజ నిర్మాణం కొరకు నడుము బిగించి 25 సంవత్సరాలుగా అలుపెరగకుండా అహర్నిశలు కృషి చేస్తున్న అపర భగీరథుడు అతడు. ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో మహబూబ్ నగర్ జిల్లా (ప్రస్తుతం జోగులాంబ గద్వాల్), అయిజ కేంద్రంగా ఆయన ప్రదర్శనలకు వేల సంఖ్యలో చిన్నారులు, యువత పాల్గొనడం విశేషం. పిల్లల మనసుల్లో చెడు ఆలోచనలు పుట్టించే సిగరెట్, బ్లేడ్, పేక ముక్కలలాంటి వస్తువులను ఆయన మ్యాజిక్ షోలలో ససేమిరా వినియోగించరు. అబ్రకదబ్రా అంటూ మ్యాజిక్ వ్యాండ్ మొదలుకొని మెజీషియన్ ధరించే టోపి వరకు ప్రతి మ్యాజిక్ ఐటమ్ తో నేరుగా పిల్లల హృదయాలలోనికి విలువలతో కూడిన నైతిక సందేశాలను చేరవేయడంలో అతడు అందివేసిన చేయి.

అందుకే మెజీషియన్లలో మెజీషియన్ సామ్ వేరయా...మ్యాజిక్, పప్పెట్ షో, వెంట్రిలాక్విజమ్

కళ ఏదైనా... గురి ఒక్కటేనేటి బాలలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడం.....

ఒక పప్పెటేరియన్, ఒక వెంట్రిలాక్విస్ట్ ఒక మెజీషియన్ కలిపితే మల్టీ ట్యాలెంటెడ్ మ్యాజిక్ మ్యాన్ అతడే గుంటి సామ్. అతడొక బహుముఖ ప్రజ్ఞాశాలి. అందరికీ అర్థమయ్యేలా చెప్పాలంటే అతడు ఒక ఆల్ రౌండర్, తన మాయాజాలంతో పిల్లలను, మంత్రముగ్ధులను చేస్తూ అంతర్జాతీయ వేదికలపై సహితం భారతీయ జెండాను రెపరెపలాడించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన సామ్ గుంటి, అంతరించిపోతున్న కళల వైపు తన దృష్టిని సారించారు. పిల్లలను ఆకట్టుకునేందుకు గానూ పప్పెట్రీని, వెంట్రిలాక్విజమ్ ను స్వయంకృషితో నేర్చుకున్నారు. నిజంగా బొమ్మలే తమతో మాట్లాడుతున్నాయా అని పిల్లలు అనుకునేటట్లు అస్సలు తన పెదవులు కదలనీయకుండా బొమ్మలకు తగినట్లుగా తన కంఠంలో నుండి పలురకాల స్వరాలు పలికిస్తూ, పిల్లలకు, యువతకు తాను చెప్పాలనుకున్న నీతి సందేశాలను ఆ బొమ్మల ద్వారా చెప్పడం ప్రారంభించారు.

బహు భాషా చాతుర్యమే అదనపు బలం.. మాతృభాష తెలుగు మాత్రమే కాదు జాతీయ భాష అయిన హిందీలోనూ ఆయన అనర్గళంగా మాట్లాడగలరు. అలాగే ఆంగ్ల భాషపైన కూడా ఆయన పూర్తి పట్టు సాధించారు. ఒక్క భాషలోనే కాదు, ఏ ప్రాంతంలో ప్రదర్శనలు ఇవ్వడానికి వెళితే ఆ ప్రాంతీయ యాసను అలవోకగా సొంతం చేసుకునే మాటల మాంత్రికుడు సామ్ గుంటి. పలికించే ప్రతి హావభావంలోను హాస్యం, ప్రేక్షకులతో సంబాషించే ప్రతీ సంబాషణలోను చతురోక్తులు, అందించే ప్రతి సందేశములోను నైతిక విలువలు ఇవే అతనికి విలక్షణమైన మెజీషియన్ గా పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాయి.

స్వయంకృషితోనే ఉన్నత శిఖరాలకు.. తండ్రి ప్రధానోపాధ్యాయునిగా మరియు తల్లి ఉపాధ్యాయురాలిగా ప్రభుత్వ పాఠశాలలో తమ విధులు నిర్వహిస్తున్నప్పటికీ సమాజ సేవ వైపే సామ్ గుంటి మొగ్గు చూపారు. కృషి ఉంటే మనుష్యులు ఋషులవుతారు అనుటకు అతనే ఒక ఉదాహరణ. ఇంద్రజాలంలో గాని, వెంట్రిలాక్విజమ్లోనే గాని గురువు లేకుండానే సొంతంగా తనకు తానే నేర్చుకున్నారు. అద్దం ముందు కూర్చొని రోజుకు పన్నెండు గంటలు అభ్యాసం చేసారు. పట్టణ శివార్లలోని మురికివాడల్లో ఉన్న పిల్లల దగ్గర ప్రదర్శనలిస్తూ తన కలల విధ్యకు సాన పట్టారు. అనతి కాలంలోనే అపారమైన నైపుణ్యంతో పిల్లలను ఆకట్టుకోవడం మొదలుపెట్టారు. తన మాయాజాలంతో పిల్లలలోని మాయం చేసి దాని స్థానంలో మంచిని పెంపొందించడం ప్రారంభించారు. వారిలో వచ్చే మార్పే తన కృషికి ఫలితం అని స్వయం సంతృప్తి చెందేవారు. ఉన్న చెడును

25 సంవత్సరాలుగా ఉచిత ప్రదర్శనలు.. ఈ సమాజంలో చాలా మంది పైసా హీ పరమాత్మా హై అనుకుంటారు, కానీ పిల్లలను దేవుని ప్రతిరూపాలుగా ఎంచి నిస్వార్థంగా తన కళలను ప్రదర్శించడం ప్రారంభించారు. భగవంతుని దగ్గరనుండి తాను ఉచితంగా పొందుకున్న విద్యను ఎందరో ఔత్సాహికులైన యువకులకు ఉచితంగానే నేర్పించారు. అయితే అతని శిష్యులు కూడా అతనిలా సమాజ సేవా బాటనే ఎంచుకోవడం గమనార్హం. ఏ దేశమేగినా ఎందు కాలిడినా ఏ దేశమేగినా ఎందు కాలిడినా ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలపరా నీ జాతి నిండు గౌరవము ఒక భారతీయుడు, అందులోనూ మన తెలుగువాడు ఇంకా చెప్పాలంటే మన తెలంగాణా వాసి అయిన సామ్ గుంటి పేరు అంతర్జాతీయంగా మారుమ్రోగుతుందంటే అది భరతజాతి గర్వించదగిన విషయమే కదా! వేదిక జాతీయమైనా అంతర్జాతీయమైనా మువ్వన్నెల భారత జెండా ఎగురవేయనిదే అతని మ్యాజిక్, వెంట్రిలాక్విజమ్ షోస్ ప్రదర్శించబడవు అంటే అతిశయోక్తి కాదేమో. భాష ఏదైనా, పలికించే ప్రతీ భావములోను భారతీయతే ఉట్టిపడేలా చేయడమే అతని ప్రత్యేకత. అమెరికా, కెనడా వంటి పెద్ద పెద్ద దేశాలలోనే కాదు హాంగ్ కాంగ్, థాయ్ లాండ్ మరియు హైతీ వంటి చిన్న చిన్న దేశాలలో సహితం ఆయన వందల కొద్ది ప్రదర్శనలు ఇచ్చారు. విదేశాలలో మాదక ద్రవ్యాల మత్తులో మునిగి, తప్పుత్రోవ పడుతున్న పిల్లలు మరియు యువత కొరకు ఎన్నో ప్రదర్శనలిచ్చారు. సామ్ గుంటి సేవలను గుర్తించి స్వయంగా బి.బి.సి రేడియోనే అతనిని ఇంటర్వ్యూ చేసింది. పలు అంతర్జాతీయ పత్రికలలోను అతని ప్రదర్శనలను గూర్చి కథనాలు వెలువడ్డాయి. ఎదిగే కొద్ది ఒదిగి ఉండడం తన తల్లితండ్రుల దగ్గర నుండి నేర్చుకున్న ఈ ఇంటర్నేషనల్ మెజీషియన్ పబ్లిసిటీకి ఆమడ దూరంలో ఉంటారు. పాతిక సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్నా, జాతీయంగా, అంతర్జాతీయంగా ఎన్నో అవార్డులు, రివార్డులు అతనిని వరించినా ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ను వాడక పోవడం ఆయన నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం. నేటి బాలలలో మంచిని పెంచుటకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం. నవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగిపోతున్న సామ్ గుంటి కలలు నిజం కావాలని ఆశిద్దాం. ఇలా చిక్కారు మా చేతికి ఈ నెల స్పందన ఫౌండేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగిన వి బ్యాక్ టు స్కూల్ అనే బాలల క్యాంపుకు అత్యంత అనుభవజ్ఞులైన అంతర్జాతీయ ఇంద్రజాల ప్రదర్శకులు సామ్ గుంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చుట్టుప్రక్కల గ్రామాలనుండి పిల్లలు వేల సంఖ్యలో ఈ మ్యాజిక్ షో చూసేందుకు హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అశోక్ మాట్లాడుతూ వినోదంతో పాటు విద్యను అందించే అరుదైన వరమున్న సామ్ గుంటి ఈ క్యాంపుకు వక్తగా రావడం తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. సామ్ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు విలువలు నేర్పించినట్లయితే సమాజంలో నైతికత పెరుగుతుందని, అప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముమ్ముందుకు సాగుతుంది అని, పిల్లలలో ఉన్న టాలెంట్స్ ను గుర్తించి ఆయా రంగాలలో వారిని ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు ఆయన పిలుపునిచ్చారు. నేడు నేర్చుకునే విద్యే భవిష్యత్తుకు పునాది అవుతుంది గనుక ప్రతి ఒక్కరూ విద్య యొక్క అవశ్యకతను తెలుసుకోవాలని ఆయన సూచించారు. క్యాంపులో పాల్గొన్న బాలబాలికలందరికీ ఉచితముగా స్నాక్స్, భోజనము ఏర్పాటు చేసారు. కార్యనిర్వాహకులు జి.బి.ప్రవీణ్ కుమార్, నీలిమ, రాజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పిల్లలను అలరించారు.

# రోడ్డు నిర్మాణ పనులను సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన..

## నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పనులు...సిపిఎం





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 19 (అక్షరంన్యూస్)**

తల్లాడ స్థానిక మండల కేంద్రంలో తల్లాడ నుండి కొత్తగూడెం రోడ్డు ఇటీవల కాలంలో గుంతలు ఏర్పడితే మరమ్మత్తులు చేశారు అట్టి రోడ్డు నిర్మాణ పనులను సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో అనేక వాస్తవ విషయాలు వెలడైనాయి తారు వేసిన తర్వాత రోడ్డుకు సైడు గ్రావెల్ తోలాల్సి ఉండగా గ్రావెల్ తోలకొండ అస్తవ్యస్తంగా రోడ్డుకు దగ్గరలో గుంతలు పెట్టి జెసిపి సహాయంతో సైడ్ నల్లమట్టిని నింపుతున్నారు ఇట్లా నింపటం వలన వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది ఇట్టి పనులన్నీ అధికారుల కనుసర్లలోనే జరుగుతున్నాయి. సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సిపిఎం నాయకులు మాట్లాడిన సరైన సమాధానం రాలేదు వెంటనే ఉన్నతాధికారులు రోడ్డు పరిశీలన చేసి సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకుని అట్టి రోడ్డును పునర్నిర్మాంచాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు అధికారులను డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు ముచ్చింతల చెన్నయ్య పాకాలపాటి శ్రీనివాసరావు సత్తనపల్లి వీర రాఘవులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

### అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)జనవరి 18:**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడంలో అధికారులు పారదర్శకత పాటించాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కోసం అర్హులైన వారిని గుర్తించేందుకు నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శనివారం పర్యవేక్షించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే బృందం సభ్యులు ఇంటింటికి తిరుగుతూ కుటుంబాల ఆదాయం, ఆస్తులు, పంట పొలాలు తదితర సమగ్ర వివరాలను సేకరించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ అర్హులకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేటట్టు అర్హుల ఎంపిక ప్రక్రియలో వేగం పెంచి త్వరితగతినపూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని ఖిలాషాపూర్ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, అశ్వరావుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్ ఈఈ శ్రీనివాస రావు, డీఎస్సీడీవో విక్రమ్, మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి, ఎం పీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ మోహిన్ ముజ్జబ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్...

### శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 19 (అక్షరంన్యూస్)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతిని వైరాలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వైరా పట్టణం లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో రాజకీయ చైతన్యాన్ని దేశ రాజకీయాలను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి ప్రపంచ దేశాలలో తెలుగుజాతి ఖ్యాతిని పెంచిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ఎన్టీ రామారావు అని కొనియాడారు.తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు భారతదేశం గర్వించదగ్గ గొప్ప నటుడు నందమూరి తారక రామారావు అని ప్రతి మనిషికి కూడు గుడ్డ నీడ కావాలని ఎన్నో సంస్కరణలతో సుపరిపాలన అందించి ప్రజా సంక్షేమంగా నిలిచారని అన్నారు తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు బడుగు బలహీన వర్గాల కోసం అట్టడుగు వర్గాలను పైకి తీసుకొచ్చిన మహా నాయకుడు ఎన్టీ రామారావు అని అన్నారు అనంతరం అల్పాహారం అందించారు ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సేలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాలేటీ నరసింహారావుపొదిల హరినాథ్ యడ్లపల్లి వీరయ్య చౌదరి బోళ్ళ గంగారావువైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ ధర్న రాజశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మ చింతనిప్పు మాధవరావు, తెళ్ళూరి వీరయ్య, మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి), తోటకూర గోపి అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు మండల ప్రెసిడెంట్ కిలారు సురేంద్ర టౌన్ ప్రెసిడెంట్ మన్నెపల్లి ప్రదీప్ తెలుగుయువత అధ్యక్షులు నూకవరపు అయ్యప్ప చౌదరి మండల నాయకులు మందడప్పు మధుసూదన్ రావు, మోతుకూరి వెంకటేశ్వరావు, బొల్లెపాలి శ్రీను, చింతల శ్రీనివాసరావు కోడెదాసు పర్స రామకృష్ణ, పమ్మి అర్జున్, చావా కాంతారావు, రమేష్, నారాయణ, కట్ట నరసింహ రావు, వెంకన్న, మురళి, సత్య తదితరులు పాల్గొన్నారు...

## ప్రజా పోరాటాల సారథి సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..

### 20వ తేదీన వైరా పేదలు మున్సిపాలిటీ వద్దకు రావాలి..

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 19 (అక్షరంన్యూస్)**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు జనవరి 25 నుండి 28 తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, మహాసభల సందర్భంగా 25వ తేదీన గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో సిపిఐ(ఎం) బృందం పర్యటించింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సిపిఐ(ఎం) ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రైతులకు సాగునీరు, గిట్టుబాటు ధరలు కోసం, భూమిలేని నిరుపేదల సమస్యలు, కార్మికుల హక్కులు, కార్మిక చట్టాలు రక్షణకై ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. నిరంతరం పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్నామని, ప్రజాస్వామ్యం, లౌకిక విధానం, సామాజిక న్యాయం కోసం అంకిత భావంతో ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని, వ్యవసాయరంగాన్ని దివాలా తీయించాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందని ఆయన అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలి డిమాండ్ చేశారు. 20వ తేదీన మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారు, ప్రభుత్వ ప్రకటించిన లిస్టులో పేర్లు లేనివాళ్ళందరూ వైరా మున్సిపాలిటీ వద్దకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, శాఖా కార్యదర్శి సంక్రాంతి పురుషోత్తమరావు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైరా తెలుగుదేశం పార్టీ చెరుకూరి చలపతి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి

### స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి సందర్భంగా వైరా పట్టణం నందు వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన.. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 19 (అక్షరంన్యూస్)**

వైరా పట్టణంలో నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సర్వభౌమ స్వర్గీయ కీశే నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాం దాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో రాజకీయ చైతన్యాన్ని దేశ రాజకీయాలను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి ప్రపంచ దేశాలలో తెలుగుజాతి ఖ్యాతిని పెంచిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ఎన్టీ రామారావు ని ఆడారు..ఈ కార్యక్రమంలో వైరాలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిలారు సురేందర్ మన్నంపల్లి ప్రదీప్ నూకవరపు అయ్యప్ప వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు, మండల ప్రెసిడెంట్ కిలారు సురేంద్ర, టౌన్ ప్రెసిడెంట్ మన్నెపల్లి ప్రదీప్ తెలుగుయువత మండల అధ్యక్షులు నూకవరపు అయ్యప్ప చౌదరి, మండల నాయకులు మందడప్పు మధుసూదన్ రావు, మోతుకూరి వెంకటే శ్వరావు, బొల్లెపాలి శ్రీను, చింతల శ్రీనివాసరావు కోడెదాసు పర్స రామకృష్ణ, పమ్మి అర్జున్, చావా కాంతారావు, రమేష్, నారాయణ, కట్ట నరసింహ రావు, వెంకన్న, మురళి, సత్య పొదిలా హరినాథ్ రాజశేఖర్ గుమ్మ రోశయ్య మిట్టపల్లి నాగి నరసరావు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన నిడిగొండ గ్రామస్థులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 18:**

హన్మకొండలోని వారి స్వగృహంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యను మండలంలోని నిడిగొండ గ్రామస్థులు శనివారం కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య సమస్యల పరిష్కారనికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, మండల కాం గ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, మహ్మద్ అబ్బాస్ మియా. లింగాల జోగా రెడ్డి, బెజ్జంకి వెంకట రెడ్డి, మాళ్ల రాజు, కొలిపాక రాజు, లక్ష్మా రెడ్డి, నర్సింహులు, అంజనేయులు, పెద్దగోని శ్రీను. మాళ్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఆచరణకు నోచుకోని ప్రజాపాలన దరఖాస్తులు

## ఇండ్ల స్థలం ఉన్న ప్రతి లబ్ధిదారులుకి ఒకేసారి ఐదు లక్షలు ఇవ్వాలి ..

## రేషన్ కార్డుల సమస్యలపై ఈనెల 22న సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా ..

### విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19( అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలోని ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులు ఆచరణకు నోచుకోవడం లేదని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం ఆరోపించారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలన పేరుతో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారని, దీంతో పాటు ఆన్లైన్లలో కూడా ప్రజలు ధరఖాస్తులు చేసుకున్నారని, కాని ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డుల సర్వే చేస్తున్నరని ఇది సరికాదన్నారు. ఖమ్మం నగరంలో కేవలం 5,295 ధరఖాస్తులను మాత్రమే సర్వే చేస్తున్నరని ,కాని రేషన్ కార్డుల కోసం ప్రజా పాలన, ఆన్లైన్లో చేసుకున్న వాటిని సర్వే చేయడం లేదన్నారు. నగరంలో సుమారు 20 వేల మంది రేషన్కార్డుకు అర్హులు ఉన్నరన్నారు. అన్ని దరఖాస్తులను కలిపి ప్రభుత్వం సర్వే చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో గతంలో సుమారు ఐదు వేల మంది పేదలకు అప్పటి ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చిందని ,కాని వారికి ఇంత వరకు ఇంటి స్థలం చూపించలేదన్నారు. వారికి ఇంటి స్థలాలలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నగరంలో 58 వేల మంది ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వారికి ఇళ్ళు మంజూరు చేసి ఇంటికి కోసం ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలను విడతల వారిగా కాకుండా ఒకే సారి చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుభరోసా కింద ప్రతి ఏకరాకు రూ. 15 వేలు ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున సర్వేలలో రాజకీయాలకు అతితంగా లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. రేషన్ కార్డుల సమస్యలపై ఈనెల 22న ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ జబ్బార్, ఎస్కె మీరా సాహెబ్, నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, వన్ టౌన్ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, టూ టౌన్ కార్యదర్శి బాడపట్ల సుదర్శన్, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను , అర్బన్ మండల కార్యదర్శి బత్తుల ఉపేందర్, నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరం దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్: డి. వేణుగోపాల్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /జనవరి.18/ అక్షరం కలెక్టరేట్ న్యూస్ :**

ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లడంలో పత్రికలదే కీలక పాత్ర అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అన్నారు. శనివారం అక్షరం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ మరియు గోడ క్యాలెండర్ ను సబ్ కలెక్టర్ ఆవిష్కరించారు. ముందుగా అక్షరం దినపత్రిక చైర్మన్ అండ్ డైరెక్టర్ ఎస్.కే. యాకూబ్ పాషా కు శు భాకాంక్షలు తెలిపారు. అక్షరం దినపత్రిక దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎం.డి. ఫహీం, రిపోర్టర్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

## అరకొర రేషన్ కార్డుల జారీపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



చొప్పదండి /కరీంనగర్, జనవరి 18 (అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న అల్పాదాయ వర్గాల వారికి అరకొరగా కేవలం 25 శాతం మందికి మాత్రమే రేషన్ కార్డులు జారీ చేసి చేతులు దులుపుకోవడం పట్ల బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులు గ్రామ పెద్దలు, మరియు బీజేపీ నాయకులతో కలిసి

గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పంపమని వినతి పత్రం అందచేశారు.రాగంపేట గ్రామంలో 290 మంది దరఖాస్తు చేస్తే 69 మందికి మాత్రం వచ్చాయని చెబుతూ మిగిలినవారికిప్రభుత్వ అధికారులు మొండి చేయి చూపిస్తున్నారని చొప్పదండి మండలములో మూడువేల మంది రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తు చేస్తే 790 మంది తో జాబితా విడుదల చేసిమమ అనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం పదేళ్లుగా రేషన్ కార్డు లు జరీచేయలేదని విమర్శిస్తున్న స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అల్పాదాయ వర్గాలు అందరికీ రేషన్ కార్డులు అందచేస్తారని భావించామని కానీరేవంత్ రెడ్డి పాలన రేషన్ కార్డు లు ఇవ్వలేని పాలన గా తయార య్యిందనిఎద్దేవా చేసారు.అత్యంత ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో 20% కుటుంబాలు రేషన్ కార్డు సమస్యలతో సతమతమవడంరాష్ట్రంలో కొనసాగుతున్న అసమర్థ పాలనకు తార్కాణమని రేషన్ కార్డు లేకపోవడంతో విద్యార్థుల స్కాలర్షిప్పు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ప్రధాన మంత్రి ఆయుష్మాన్ యోజన లాంటి పథకాలు కూడా వర్తించే పరిస్థితి ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు దరఖాస్తుదారులు ఎరుకల తిరుపతి గౌడ్, యాంసాని మల్లేష్బొమ్మరవేని సంతోష్సిరవేణి సమత, అలిశెట్టి మల్లేశందీకొండ అనిల్ కుమార్, పెరం పవన్, రాచకొండ లక్ష్మణ్,దుర్మట్ల శైలజ, నీలం మమత, బొమ్మరవేని రవి, అయితర వేణి స్వప్న, అయితరవేని కనకలక్ష్మి, దయ్యాల మౌనిక, కత్తెర్ల రాములు, బోనగిరి నవీను, గొల్లపల్లి మునీందర్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, భూత గద్దల సంతోష్, ఈర్ల నవీన్ పాలనకుల మునిందర్ , సింగసాని సంతోష్, దీకొండ అనుష యమ లక్ష్మణ్, కొత్తపెల్లి కళ్యాణి, కొత్తపెల్లి రజిత , తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

• 3.66 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 18/ అక్షరం న్యూస్ :-

దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. గండుగులపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వంటషెడ్, కాంపౌండ్ వాల్, ఎంపీపీస్ పాఠశాలలో సి సి రోడ్డు, కాంపౌండ్ వాల్ పునఃనిర్మాణం చేశారు.ఏకలవ్య పాఠశాలలో నూతనంగా నిర్మించబోయే క్వార్టర్స్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలోనే పట్వారిగూడెం, దమ్మపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలకు ప్లాట్ ఫామ్ నిర్మాణానికి భూమిపూజ చేసి, పనులను ప్రారంభించారు. అంకంపాలెం పంచాయతీ యర్రగుంపు, మందలపల్లి గ్రామాలలో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పార్కలగండి పంచాయతీ కొత్తూరు, తొట్టిపంపు పంచాయతీలో చలమప్పగూడెం, మొండివర్రె ఎం పి పి ఎస్ పాఠశాలలకు త్వరలో నిర్మించబోయే ప్రహరీగోడల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాచూరుపల్లి, తాటిసుబ్బన్నగూడెం గ్రామపంచాయతీలకు నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. రాచూరుపల్లి పంచాయతీ భవనానికి స్థలాన్ని దానంగా అందించిన కక్కిరాల రత్నాకర్ రావు ను ప్రత్యేకంగా శాలువా కప్పి సన్మానించి, అభిమానించారు. కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో పలు గ్రామాలలో నూతనంగా నిర్మించిన కల్వర్టులను ప్రారంభించారు. నాగుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఎం పి పి ఎస్ పాఠశాలలకు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరాల రమేష్, ఎల్లిన రాఘవరావు, రావు గంగాధర్ రావు, ఎర్ర గొర్ల రాజయ్య, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్ వరకు పాదయాత్ర చేపడుతున్న గ్రామస్తులు..




సంగారెడ్డి / జహీరాబాద్ / కోహిర్ / జనవరి 18 / అక్షరం న్యూస్

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల్, మాద్రి గ్రామం నందు టొరెంట్ గ్యాస్ ( ప్రైవేట్ సంస్థ) ప్రజల మద్దతు లేకుండా ప్రజల అనుమతి లేకుండా నిర్మిస్తున్నారు. గ్యాస్ లీక్ అయితే ఊరు ఊరే సర్వనాశమవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఊరు మధ్యలో నుంచి గ్యాస్ పైప్ లైన్ వేస్తే పంట పండించే రైతులకు కూడా ఇబ్బందులు వస్తాయని ఆరోపిస్తున్నారు ఇక్కడ గ్యాస్ లైన్ నిర్మిస్తే నిప్పు వెలిగించడం కూడా వీలు అవ్వదు అని భయపడుతున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి పోరాడుతున్న ఫలితం లేదని గ్రామం నుంచి ప్రజాభవన్ వరకు పాదయాత్ర చేపడుతున్న జి పవన్ కుమార్ యం భాను ప్రసాద్ ఎస్ ముషా ఎన్ అనిల్ యస్ చంటి ఏం చింటూ బి చిన్న ఎన్ యేసు పాదయాత్ర మొదలుపెట్టారు.

## శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయము అర్చక బృందం యాత్ర



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 18 / అక్షరం న్యూస్

ఝరాసంగం మండల కేంద్రం నుండి శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయము అర్చక బృందం మరియు మిత్ర బృందం వెస్ట్ బెంగాల్లోని గంగాసాగర్ కుంభమేళ మరియు అస్సాం లోని గౌహతి కామాఖ్య దేవి దేవాలయం మరియు ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్ రాజ్ కుంభమేళ పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనాలు లోక కళ్యాణం కొరకై సుమారుగా 10 రోజుల తీర్థయాత్రలు ముగించుకొని తిరిగి బయలుదేరిన బృందం ప్రతి ఒక్క దేవస్థానంలో గ్రామ సుఖ సంతోషాల గురించి ప్రార్థించారు.

## మెగా జాబ్ మేళా....



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 18 / అక్షరం న్యూస్

జహీరాబాద్ లో మొట్ట మొదటి సారి ప్రియతమ నాయకులు దివంగత మహమ్మద్ ఫరీద్ ఉద్దీన్ (మాజీ మంత్రి) ప్రేమపూర్వక స్మృతిలో 23 జనవరి గురువారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 వరకు వీరి సంరక్షకత్వంలో: మహమ్మద్ తన్వీర్ బి.సివిల్ (ఎక్స్ టి ఎస్ ఐ డి సి చైర్మన్) ఈవెంట్ ఆర్గనైజ్డ్ %% సపోర్టెడ్: మహ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్ ఏరోనాటికల్ ఇంజనీర్ (ఏఐఎంఐఎం సీనియర్ నాయకుడు) మన్నన్ ఖాన్ (డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్) సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది .ఆసక్తి గలవారు చిరునామా: ఫ్రెండ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్, తాండూరు రోడ్, అనుభవం ఉన్న వారందరికీ మేము ఉద్యోగార్థులకు స్వాగతం. పలుకుతున్నాము ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరై, పాల్గొన్నాలని కోరుచున్నారు ఆసక్తి గలవారు మినిమం 10 వ తరగతి పాస్ అయి ఉండాలి మరిన్ని వివరాల కోసం ఈ నెంబరును సంప్రదించగలరు అని నిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 7993152408,7799569751,9346817857

## న్యాల్కల్ ఆరోగ్య కేంద్రంలో మరో అరుదైన ఘటన..

ఒకే రోజు నాలుగు ప్రసవాలు, మరో గర్భిణికి చికిత్సలు



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / జనవరి 18 / అక్షరం న్యూస్

న్యాల్కల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాజాగా మరో అరుదైన ఘటన చోటు చేసుకుంది. డిసెంబర్ 17 అసుపత్రిలో ఒకే రోజు ఐదు సాధారణ ప్రసవాలు జరగ్గా.. తాజాగా నెల రోజుల అనంతరం జనవరి17, శుక్రవారం నా నలుగురు గర్భిణీలకు సాధారణ ప్రసవాలు జరిగాయి. ప్రసవం కోసం మరో గర్భిణి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం ఉదయం 11గంటల నుండి శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు.. 19 గంటల వ్యవధిలో ఏకంగా నలుగురి గర్భిణీలకు ఆస్పత్రి స్టాఫ్ నర్సులు ఏమాత్రం భయాందోళన చెందకుండా సాధారణ ప్రసవాలు చేశారు. సాధారణంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పక్షం, పాతిక రోజుల వ్యవధిలో కేవలం 5/10 గురు గర్భిణీలు ప్రసవాల కోసం ఆస్పత్రులకు రావడం చూస్తుంటాం. అలాంటిది ఏకంగా 24 గంటల వ్యవధిలో ఐదుగురు గర్భిణీలు ప్రసవాల కోసం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం విశేషం. కేవలం 19 గంటల వ్యవధిలో చాల్కి గ్రామానికి చెందిన గంగమ్మ, కుమ్నాపూర్ గ్రామానికి చెందిన రుక్మిణి, డప్పూరు గ్రామానికి చెందిన సాల్మ బేగం, న్యాల్ కల్ కు చెందిన లక్ష్మిలను ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జైన్ అమృత్ రాజ్, డాక్టర్ హైమావతి, డాక్టర్ గణపతిల సూచనలతో స్టాఫ్ నర్సులు సఖిత, మంజుల, ఆశా వర్కర్లు కరుణమ్మ, పార్వతి, ఈరమ్మల సహకారంతో స్టాఫ్ సర్సులు ఒకరి తరువాత ఒకరికి ఏమాత్రం ఆందోళన, భయాందోళన గురికాకుండా గర్భిణీలకు సుఖ ప్రసవం చేశారు. ఇద్దరు అడ, ఇద్దరు మగ శిశు వులు జన్మించారు. స్టాఫ్ నర్సుల చొరవ పట్ల బాలింతల కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు. బాలింతలు, శిశువులు ఆరోగ్యంగా ఉన్నట్టు వైద్యాధికారులు స్పష్టం చేశారు. అత్నూర్ గ్రామానికి చెందిన మరో గర్భిణీ స్థానిక ఆసుపత్రిలో సాధారణ ప్రసవం కోసం వైద్య సిబ్బంది అవసరమైన వైద్య చికిత్సలు కొనసాగుతున్నాయి. బాలింతలు, శిశువులు ఆరోగ్యం మెరుగ్గా ఉండడం పట్ల ఆయా కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 18 / అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గం జహీరాబాద్ మండల్ సత్వార్ గ్రామంలోని రుస్తుం షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా దర్గాను సందర్శించి చాదర్ ను సమర్పించిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితో పాటు ఎంఐఎం సీనియర్ నాయకులు ఇమ్రాన్ మొహియుద్దీన్ పాల్గొని జహీరాబాద్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ నాయకులు అక్రమ్ మాజహార్ సలావుద్దీన్ దర్గా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి...



సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 18 / అక్షరం న్యూస్

తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా శనివారం జహీరాబాద్ పట్టణంలోని రామనగర్ చౌరస్తా వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ కౌన్సిలర్ లు పూలమాలలు వేసి నివాళులర్పించి వర్ధంతిని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు బండమీది శ్రీనివాస్, సురేష్, రాంచందర్, వెంకటేశ్వర్లు, శికారి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ టిడిపి మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 18 (అక్షరంన్యూస్)

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. శని వారం తల్లాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ దిమ్మ వద్ద మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దుగ్గనేని వెంకటేశ్వరరావు, దుపాటి భద్రరాజు, రావూరి ప్రసాద్, వడ్డే నాగేశ్వరరావు, శీలం నరసింహారెడ్డి, నారపోగు. ప్రసాదు, సిపిఎం పార్టీ నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రామారావు, కొమ్మినేని సత్యనారాయణ, కొమ్మినేని నరసింహారావు, టెంటు సురేష్ బాబు, నాగేశ్వరరావు, కృష్ణార్జున, ఎండి బాబు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు అన్న నందమూరి తారక రామారావు అభిమానులు పాల్గొని అన్నకి నివాళులర్పించి పాఠశాలకు అన్న పేరు మీద మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు.

## డిపో మేనేజర్ హుస్సేన్ సిబ్బందితో గేట్ మీటింగ్..

సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 18 / అక్షరం న్యూస్

జహీరాబాద్ డిపోలో శనివారం డిపో మేనేజర్ హుస్సేన్ సిబ్బందితో గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్యాసింజర్లకు క్షేమంగా స్టాప్ ల వద్ద చేర్చడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. 40 మంది సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా బస్సులు నడపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 18 / అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి చేస్తానని శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ తెలిపారు. శనివారం నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోనీ పలు వార్డులలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. అందులో భాగంగా వార్డు నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 4,5,6,7 వార్డుల పరిధిలో కమ్యూనిటీ హాలు, మోడ్రన్ టాయిలెట్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను రూ.8.25 కోట్లతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నియోజకవర్గం పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీలో అన్ని సదుపాయాలను కల్పిస్తానని అన్నారు. మంచినీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నారని వెల్లడించారు. మున్సిపాలిటీకి మరిన్ని అభివృద్ధి పనులను చేరువ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్, టీ పీ సి సి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి,

మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాల విజయ్, నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ ఛైర్మన్ కోట వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ ఛైర్మన్ తలారి మల్లేష్, కౌన్సిలర్లు గున్నాల అమరేందర్ రెడ్డి, దుర్గేష్ యాదవ్, గంగిడి శివా రెడ్డి, కె.లక్ష్మీ ప్రవల్లిక కిరణ్, జి.వెంకటేష్ యాదవ్, ఆర్ నరసింహ, కైరంకొండ రాము , చంద్రశేఖర్ రెడ్డి , డిఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్, ఏ ఈ శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ లక్ష్మీ శ్రీ, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల నుండి నూతన దరఖాస్తుల స్వీకరణ..
- అర్హులు పథకాలకు ఎంపిక కాలేదని ఎవరూ ఆందోళన పడవద్దు..
- నూతన పథకాల అమలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18: (అక్షరంన్యూస్)

గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నూతన కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు



చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న 1077 కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి కూడా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందుతాయో లేదో అని ప్రజలకు ఆందోళన అవసరం లేదని, ఈ పథకాలకు ఎక్కడ డెడ్ లైన్ లేదని, ప్రాథమిక జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందవద్దని, పథకాలకు అర్హత ఉన్నట్లు భావిస్తే వెంటనే దరఖాస్తును సమర్పించాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నూతన అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుం దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్షరం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్....



భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, జనవరి18(అక్షరం):ప్రతి అక్షరం ప్రజా సమస్యలపై అందిస్తూ ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా అక్షరం దినపత్రిక ప్రజలలో చెరగని ముద్ర వేసుకుందని ఏడూల్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను ప్రతినిధి కొంపెల్లి సంతోష్ ఆధ్వర్యంలో శనివారం ఇ . బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ రాజ్ కుమార్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ తరచూ సరికొత్త వార్త కథనాలతో ప్రజా సమస్యలను ప్రతిబింబించడంలో అక్షరం దినపత్రిక ముందుంటుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై వార్త కథనాలు అందిస్తున్న అక్షరం దినపత్రిక ప్రజల గొంతుకగా మారి తన వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, గొడిశాల చంద్రం, గాదుదుల దిలీప్ కుమార్, కోటేశ్వరరావు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో హౌసింగ్ పాలసీ తీసుకొస్తాం..

- మధ్య తరగతి ప్రజలకు గృహ నిర్మాణం..
- మంత్రి పొంగులేటితో హిమాచల్ ప్రదేశ్
- హౌసింగ్ శాఖ మంత్రి రాజేష్ ధర్మాని భేటి..

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 18 (అక్షరంన్యూస్)

హైద్రాబాద్ :రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ అఫర్డబుల్ హౌసింగ్ పాలసీని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో మధ్య తరగతి ప్రజానీకం కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామని, కనీసం వంద ఎకరాలలో ఈ టౌన్ షిప్ లను నిర్మించి మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులోకి తేవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారితో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ , టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి శ్రీ ఎస్ . హెచ్. రాజేష్ ధర్మాని సమావేశమయ్యారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాల గురించి మంత్రిగారిని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు.

హౌసింగ్ నియమ నిబంధనల మేరకు, అందుబాటులో వున్న బోర్డు స్థలాలలో కొత్తగా గృహనిర్మాణానికి సంబంధించిన స్కీములను అమలు చేయాలని ఆలోచన చేస్తున్నాం.ప్రవేట్, ప్రభుత్వరంగ భాగస్వామ్యంతో అఫర్డబుల్ గృహ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నాం.హౌసింగ్ బోర్డు కు సంబంధించిన భూముల పరిరక్షణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు వివిధ కోర్టులలో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర పునర్వ్యవస్తీకరణ చట్టం 2014 ననుసరించి ఆస్తుల మరియు అప్పులుపరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.



తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు శాశ్వత గృహాలు నిర్మించాలన్న సంకల్పంతో వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.

వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే మొదటి దశలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చింది. వీలైనంత త్వరలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నాం. లబ్దిదారులే స్వయంగా ఇళ్లు నిర్మించుకునే సౌలభ్యం కల్పించాం. 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యం కలిగిఉంటాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని వివరించారు.

హైదరబాద్ నగరం వేగంగా విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతుందని, హైదరబాద్, సికిందరాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉండగా ఫోర్త్ సిటిగా 15 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని మంత్రి తెలియచేసారు.

## బిజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలి

కమిషనర్ శరత్చంద్ర



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 18 / అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ్య నిర్వహణకు అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ దర్గా ఖలీజ్ ఖాన్, 21 డివిజన్ కాళీ మందిర్ ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులు, 22వ డివిజన్ కాళికానగర్లో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు పరిసరాల పరిశుభ్రతకు చెత్తను రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకూడదని సూచించారు మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించడం జరుగుతుందని వారికి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మీర్జా తౌఫీక్, నరేందర్, నవీన్, రాము పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారదర్శకంగా రేషన్ కార్డ్ లబ్ధిదారుల సర్వే : కమిషనర్ శరత్చంద్ర



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 18/ అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నూతన రేషన్ కార్డును పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ బండ్లగూడ పాత గ్రామం, 9వ డివిజన్ కిస్మత్పూర్ పాత గ్రామం, పదవ డివిజన్ తండాలలో కమిషనర్ సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు ప్రజలు ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకరించి వివరాలను వెల్లడించాలని అన్నారు పారదర్శకంగా వివరాలను సేకరించడం జరుగుతుందని ఏమైనా అనుమానాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వివరించారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించండి...

- ప్రమాద రహిత ప్రయాణం చేయండి..
- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచందర్




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 18 (అక్షరంన్యూస్)

రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రతి ఒక్కరు ప్రమాద రహిత ప్రయాణం చేయాలని వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ రవిచంద్ర అన్నారు.

వైరా పట్టణంలోని ఆటో డ్రైవర్లకు శనివారంవెహికల్ ఇన్స్పెక్టర్ వాహనదారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా ట్రైనీ మోటార్ వెహికల్

ఇన్స్పెక్టర్ ఎన్ రవిచంద్రన్ మాట్లాడుతూ వాహనాలను అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ,మద్యం మత్తులో వాహనాలను నడపవద్దని వాహనాలను నడిపేటప్పుడు మీ కుటుంబ సభ్యులు మీకు గుర్తొచ్చే విధంగా ఉండాలని ఆయన అన్నారు .ఎందుకంటే ప్రమాదం జరిగి ఏదైనా జరగదని జరిగితే ఆ కుటుంబం ఏ విధంగా ఇబ్బందులు పడుతుందో గమనించాలన్నారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు వాహన ధృవపత్రాలు కలిగి ఉండి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని అతివేగంగా వాహనాలు నడపద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఎన్. అశోక్ కుమార్, పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిక



మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జనవరి 18 (అక్షరం న్యూస్) కొత్త గూడ మండలంలోని లడాయి గడ్డ కు చెందిన యుద్ధం రాజు పింగిలి సందీప్ టిఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసా పథకం గ్రామాల్లో సర్వే పక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి





ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 18 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం అమల్లో భాగంగా 16/1/25 నుండి 20/01/ 25 వరకు వ్యవసాయ యోగ్యం కాని భూములను క్షేత్రస్థాయిలో సర్వే చేయడం జరుగుతు ఉంద ని తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ అన్నారు . సర్వేలే భాగంగా శనివారం తల్లాడ మండల రెవిన్యూ గ్రామాలలో ఉన్నటువంటి భూములను సర్వే నిర్వహించారు. ఈ భూముల సర్వేలో భాగంగా ప్రధానంగా రోడ్లు, భవనాలు, వెంచర్లు, లేఅవుట్లు, గృహాలు, పెట్రోల్ పంపు ,ఇటుక భట్టిలు, గ్రీన్ ఫీల్డ్ అమరావతి హైవే కింద సాగుకు అనుకూలంగా లేని పనికిరాని భూములను సర్వే లో గుర్తించి ఆ భూములకు రైతు భరోసా పథకం వర్తించదని, అట్టి భూములు ఉన్న రైతులను అనహర్హులు గుర్తించడం జరుగుతుంద ని వ్యవసాయ అధికారి అన్నారు. అందులో భాగంగా రైతు భరోసా సర్వే ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కు సర్వం సిద్ధం చేస్తున్నట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్,గిర్ధావర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ములుగు జిల్లా ఇంచార్జి :- బడే నాగజ్యోతి
- స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలతో సమావేశం



మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ జనవరి 18(అక్షరం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లోని గాంధీనగర్ లో కొత్తగూడ గంగారం మండలాలకు చెందిన కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో బడే నాగజ్యోతి పాల్గొని మాట్లాడుతూ రెండు మండలాల్లో కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడుతున్నాయని కార్యకర్తలు ప్రతి ఒక్కరిని కలుపుకొని సర్పంచ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని కార్యకర్తలు ఎవరు కూడా పార్టీ మారవద్దని. సర్పంచ్ ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులను తప్పకుండా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది కావున కార్యకర్తలు అందరూ ఒక సైనికులు వలె పనిచేయాలని. అభ్యర్థులను మీరే సూచించుకోవాలని. ఎవరు కూడా పోటీ పడకూడదని గెలుపు ఉండే అభ్యర్థులను మాత్రమే ప్రకటించుకోవాలినీ అన్నారు. ఈ సమావేశంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజీల్లో ఆడతారా..?

### టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఏం చెప్పాడంటే..?

బీసీసీఐ ఆదేశాల మేరకు రంజీల్లో ఆడనున్నట్లు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ముంబయి-జమ్మూ కశ్మీర్ జట్ల మధ్య జరిగే రంజీ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటానని చెప్పాడు. అయితే, అంతర్జాతీయ క్యాలెండర్‌లోని బిజీ షెడ్యూల్ కారణంగా స్టార్ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సమయం దొరకడం కష్టమని తెలిపాడు. దేశీయ రెడ్‌బాల్ టోర్నీలను ఏ క్రికెటర్ తేలిగ్గా తీసుకోరని రోహిత్ పేర్కొన్నాడు. చాంపియన్స్ ట్రోఫీతో పాటు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌కు శనివారం బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో కలిసి రోహిత్ మీడియా ముందుకు వచ్చాడు. ఈ సందర్భంగా రంజీ ట్రోఫీలో ఆడతారా? అన్న ప్రశ్నకు రోహిత్ సానుకూలంగా స్పందించాడు. గత ఆరేడు సంవత్సరాలుగా క్యాలెండర్‌ను పరిశీలిస్తే తాము 45 రోజులుగా ఇంట్లో కూర్చోలేదని చెప్పాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే అంతర్జాతీయ మ్యాచులు లేనప్పుడు మాత్రమే విశ్రాంతి దొరికేదని తెలిపాడు. డొమెస్టిక్ సీజన్ అక్టోబర్‌లో ప్రారంభమై.. మార్చి వరకు కొనసాగుతుందని.. జాతీయ జట్టు తరఫున అన్ని ఫార్మాట్లలో ఆడని ఆటగాళ్లు దేశీయ క్రికెట్ ఆడొచ్చని చెప్పాడు. తన గురించి చెప్పాల్సి వస్తే.. తాను 2019 నుంచి క్రమం తప్పకుండా టెస్ట్ క్రికెట్‌ను ఆడుతూ వచ్చానని టీమిండియా కెప్టెన్ తెలిపాడు.



ఈ పరిస్థితుల్లో చాలా తక్కువ సమయం ఉంటుందని.. అంతర్జాతీయ క్రికెట్‌ను క్రమం తప్పకుండా ఆడుతున్న సమయంలో తమని తాము రిఫ్రెష్ చేసుకోవడం కొంత సమయం అవసరమని అభిప్రాయపడ్డాడు. దేశీయ క్రికెట్‌ని ఎవరూ తక్కువగా తీసుకోవడం లేదని స్పష్టం చేశాడు. ఇదిలా ఉండగా.. 37 ఏళ్ల రోహిత్ శర్మ ఇటీవల టెస్టుల్లో పేలవమైన ఫామ్‌తో ఇబ్బందులుపడుతున్నాడు. చివరి 15 టెస్ట్ ఇన్నింగ్స్‌లో ఒకే ఒక అర్ధ సెంచరీ చేసిన రోహిత్.. ఈ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించేందుకు నిరాకరించాడు. మంగళవారం వాంఖడే స్టేడియంలో ముంబయి జట్టుతో కలిసి ప్రాక్టీస్ చేశాడు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో రోహిత్ ఘోరంగా విఫలమయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. విమర్శల నేపథ్యంలో చివరిదైన సిడ్నీ టెస్టుకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే.

# సిరాజ్‌కు బీసీసీఐ అన్యాయం..

### నమ్మించి నట్టేట ముంచారు

మహ్మద్ సిరాజ్.. టీమిండియాకు చాలా కీలక ఆటగాడు. గత కొన్నేళ్లుగా భారత జట్టు పేస్ దళంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ప్లేయర్. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థుల ఆట కట్టిస్తూ జట్టుకు ఎన్నో మ్యాచుల్లో ఒంటిచేత్తో విజయాలు అందించాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి హవాలో అతడికి అంతగా గుర్తింపు రాలేదు. కానీ కొన్నాళ్ల కింద వరకు అతడు వరల్డ్ నంబర్ వన్ ర్యాంక్ బౌలర్‌గా ఉన్నాడనే విషయం చాలా మందికి తెలియదు. మూడు ఫార్మాట్లలోనూ రెగ్యులర్ ప్లేయర్‌గా ఉన్న సిరాజ్ ప్రతిభ, సేవల్ని ఎంత మెచ్చుకున్నా తక్కువే. అలాంటోడికి అన్యాయం జరిగింది. అసలు ఏమైందో ఇప్పుడు చూద్దాం..

### షమి ఇన్.. సిరాజ్ ఔట్!

ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును తాజాగా ప్రకటించారు. సారథి రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్క్వాడ్‌ను అనౌన్స్ చేశారు. 15 మంది సభ్యుల ఈ జట్టుకు హిట్‌మ్యాన్ కెప్టెన్‌గా, శుబ్‌మన్ గిల్ వైస్




కెప్టెన్‌గా ఎంపికయ్యారు. గాయంతో ఇబ్బంది పడుతున్న జస్‌ప్రీత్ బుమ్రా ఈ జట్టుకు సెలెక్ట్ అయ్యాడు. సర్జరీ తర్వాత కమ్‌బ్యాక్ ఇస్తున్న వెటరన్ పేసర్ మహ్మద్ షమి కూడా ఈ స్క్వాడ్‌లో ఉన్నాడు. కానీ గత కొన్నాళ్లుగా వన్డే టీమ్‌లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ సిరాజ్‌ను మాత్రం సెలెక్ట్ చేయలేదు. దీంతో అతడి అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

### ఇదా ప్రతిఫలం?

వన్డేల్లో నంబర్ వన్ బౌలర్‌గా కొన్నాళ్లు అందర్నీ హడలెత్తించాడు సిరాజ్. అటు టీ20లు, ఇటు టెస్టుల్లోనూ అదరగొడుతూ వచ్చాడు. ఫామ్, ఫిట్‌నెస్.. ఇలా ఏది చూసుకున్నా అతడికి అతడే సాటిలా ఉన్నాడు. అలాంటోడ్ని చాంపియన్స్ ట్రోఫీకి సెలెక్ట్ చేయకపోవడం వివాదాస్పదంగా మారింది. వన్డే టీమ్‌లో ఇన్నాళ్లూ కంటిన్యూ చేసి చివరికి ఇలా హ్యాండ్ ఇవ్వడం ఏంటంటూ సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అతడ్ని నమ్మించి మోసం చేశారంటూ ఫైర్ అవుతున్నారు. సిరాజ్ పడిన కష్టానికి ఇదా ప్రతిఫలం? అని క్వశ్చన్ చేస్తున్నారు. బీసీసీఐ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. జట్టులోకి సిరాజ్‌కు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# భారత్-ఇంగ్లాండ్ టీ20 సిరీస్.. కోల్‌కతాకు చేరిన జట్లు..

జనవరి 22 నుంచి భారత్-ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ ప్రారంభం కానున్నది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ (%జునవఅ +ఖతీనవఅం%)లో సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ జరుగనున్నది. ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు శనివారం కోల్‌కతా (%ఖశీశ్రీఎఝ%)కు చేరుకున్నాయి. మూడు సంవత్సరాల తర్వాత చారిత్రాత్మక ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టీ20 మ్యాచ్ జరుగుతోంది. ఈ ఫార్మాట్‌లో ఇంగ్లాండ్ (%జుఅస్త్రశ్రీఝఅన%)పై భారత్ (%×అఎఖు%) రికార్డు అద్భుతంగా ఉన్నది. రెండు జట్ల మధ్య మొత్తం 24 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత జట్టు 13 మ్యాచ్‌లను గెలిచింది. మరో 11 మ్యాచుల్లో ఓడిపోయింది.



### కోల్‌కతాకు చేరిన ఇంగ్లాండ్ జట్టు..

సౌతాఫ్రికాలో జరిగిన ఎస్ఏ 20 లీగ్‌లో పాల్గొన్న ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్ నేరుగా భారత్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత జోస్ బట్లర్ నేతృత్వంలోని మిగతా బృందం సాయంత్రం దుబాయి మీదుగా కోల్‌కతాకు చేరుకుంది. ఆ తర్వాత టీమిండియా ఆటగాళ్లు సైతం కోల్‌కతాకు చేరారు. నితీశ్ కుమార్‌రెడ్డి, రింకు సింగ్ సాయంత్రం 4.30 గంటలకు చేరుకున్నారు. ఆ తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ చేరగా.. ఆ తర్వాత హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు మిగతా ఆటగాళు సాయంత్రానికి చేరారు.

### ఆలస్యంగా షమీ, పాండ్యా..

దాదాపు దాదాపు 14 నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇస్తున్న మహ్మద్ షమీ మరింత ఆలస్యంగా కోల్‌కతాకు చేరుకోనున్నట్లు సమాచారం. పాండ్యా సైతం ఆలస్యంగా జట్టుతో చేరనున్నాడు. మ్యాచ్‌కు ముందు రెండు జట్లు మూడు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటాయి. ఈ నెల 22న తొలి టీ20 మ్యాచ్, రెండో టీ20 ఈ నెల 25న చెన్నైలో, మూడో టీ20 ఈ నెల 28న రాజ్‌కోట్‌లో జరుగనున్నది. నాలుగో మ్యాచ్ జనవరి 31న పుణేలో, చివరిదైన ఐదో టీ20 ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరుగుతుంది.

# చిత్రోదయం

## జేసీ ప్రభాకర్ రెడ్డిపై మాధవి లత ఫిర్యాదు



సినిమా రంగంలో ఉన్న మహిళలపై అనుచితంగా మాట్లాడిన టీడీపీ నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సినీ నటి మాధవి లత కోరారు. ఈ మేరకు శనివారం 'మా' అసోసియేషన్ ట్రెజరర్ శివ బాలాజీకి ఫిర్యాదును అందజేశారు. సినీరంగంలోని మహిళలపై జరుగుతున్న వ్యక్తిత్వ హననం చేస్తూ సినిమా వారిపై ఆరోపణలు చేయడం కరెక్టు కాదంటూ పేర్కొన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఫిల్మ్ ఛాంబర్‌తో పాటు మానవహక్కుల సంఘానికి, పోలీసులకు, ఫిల్మ్ ఇండస్ట్రీకి ఫిర్యాదు చేశాను. ఎవరూ స్పందించలేదు. అందుకే 'మా' కు ఫిర్యాదు చేశానని పేర్కొన్నారు. న్యాయం కోసం పోరాడుతానంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసిన మంచు మనోజ్

కుటుంబ వివాదాల నేపథ్యంలో నటుడు మంచు మనోజ్ శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ని కలిశారు. ఆస్తుల విషయంలో నటుడు మోహన్ బాబు ఫ్యామిలీలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలోనే ఒకరిపై మరొకరు ఫిర్యాదులు కూడా ఇచ్చారు. అయితే మనోజ్‌పై తన తండ్రి మంచు మోహన్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు హాజరయ్యాడు మనోజ్. ఈ విచారణలో ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల గురించి మనోజ్ వివరించాడు. జల్‌పల్లిలోని తన నివాసాన్ని కొందరు ఆక్రమించుకున్నారని.. తన ఆస్తుల్లో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని కోరుతూ.. కొన్ని రోజుల క్రితం మోహన్ బాబు జిల్లా మేజిస్ట్రేట్‌ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. అయితే మోహన్ బాబు ఫిర్యాదు మేరకు జల్‌పల్లిలో నివాసం ఉంటున్న మనోజ్‌కు కలెక్టర్ నోటీసులు పంపించారు. దీంతో ఈ ఫిర్యాదుకు సంబంధించి కలెక్టర్ ముందు విచారణకు హాజరు అయ్యాడు మనోజ్.

## క్షమించండి సార్..

### సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతు న్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పట ివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకొచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఊర్వశీ రాసుకొచ్చింది.

# నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ : బాలకృష్ణ





నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళు లర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు..





## సీనియర్ ఎన్టీఆర్‌కు నివాళు లర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అన్న కల్యాణ్ రామ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకున్న ఎన్టీఆర్.. తాత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు.
ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వారి అభిమానులు ఎన్టీఆర్ ఘాట్‌కు తరలివచ్చారు. కాగా, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళు లర్పించారు. ఇక, సీనియర్ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించనున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.

# థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి

బాలకృష్ణ డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పుబుద్ధి కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకోండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకొచ్చాడు.



అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609